

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 22 జూన్ 2025 | 18 పేజీలు


### ఫోన్ ట్యాపింగ్‌తో అనేక మంది జీవితాలను

# కేసీఆర్ నాశనం చేశారు

- సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగింది
- నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు
- కేసీఆర్ కు, కేటీఆర్ కు నోటీసులివ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నారు?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఫోన్ ట్యాపింగ్‌తో అనేక మంది జీవితాలను కేసీఆర్ నాశనం చేశారని. .సిరిసిల్ల కేంద్రంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా



కేంద్రంలో మీడియాస్ తో ఆయన మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ వ్యవహారంలోఎవరున్నారో ప్రజలందరికీ తెలుసునని.. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు...నాతోసహా బీజేపీ నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు అని అన్నారు.రేవంత్ రెడ్డి, ఉత్తమ్ తోపాటు జడ్జిలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికార్ల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు.అనుమానం పుట్టినంకే కేసీఆర్ పుట్టారు... అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు.జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే సీబీఐ విచారణ కోరాలి.గతంలో కాంగ్రెస్ కూడా ఫోన్ (మిగతా 2లో)

# ప్రభుత్వ సాయంతో సాగుకు సన్నద్ధం

- ఖరీఫ్ పంటలకు ప్రభుత్వ ఆర్థిక భరోసా
- రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర సర్కార్
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు
- ఇప్పటిదాకా 1,22,019 మంది అన్నదాతలకు 133.5 కోట్ల లబ్ది

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పటికే రైతు రుణమాఫీ చేయగా, సన్నాలకు బోనస్ అందిస్తున్నది. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరి స్తున్నది. ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతుండగా రాష్ట్ర సర్కార్ ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నది.

**-అన్నదాతలకు అండగా..**

ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పలు పథకాలు అమలు చేస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 1,87,660 ఎకరాల్లో వరి, 51,460 ఎకరాల్లో పత్తి, 1,600 ఎకరాల్లో మొక్క జొన్న, 1,155 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 2,48,273 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు అన్నదాతలు సమాయాత్తమవుతున్నారు. ఖరీఫ్ పంట సాగు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా కింద అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వం. నకిలీ విత్తనాల నివారణకు దాడులు చేయిస్తున్నది. 6,645 మెట్రిక్ టన్నుల యూరియాను,అలాగే విత్తనాలు (మిగతా 2లో)

## నేడు కరీంనగర్‌లో ఇన్చార్జి మంత్రి పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కరీంనగర్ జిల్లాలో పర్యటించను న్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో మంత్రలు పొన్నం ప్రభాకర్ ,దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి వ్యవసాయం, విద్యకు సంబంధించిన విషయాలపై ఉమ్మడి జిల్లా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించ నున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

- గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జియో ట్యాగింగ్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, జియో ట్యాగింగ్, పి. ఎం. ఏ. వై సైట్ లో నమోదు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,హౌసింగ్ పీడీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ ఈ కాన్ఫరెన్స్లో ఎం.డి మాట్లాడుతూ అధిక వర్షాలు వచ్చేలోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసేలా లబ్ధిదారులకు సూచించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ సైట్ నందు ఇండ్లు (మిగతా 2లో)

## యోగాతో ఆరోగ్యం.. ప్రశాంత జీవనం సాధ్యం

- కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

### కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, ఆరోగ్యం చేకూరి ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారం తో కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, మానసిక ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యం, ప్రశాంత జీవితానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా పోలీసులకు శారీరక, మానసిక ఒత్తిడులు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించడానికి యోగా అభ్యసించడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వేల సంవత్స రాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో భాగంగా ఉండటం మనకు లభిం (మిగతా 2లో)



# ఫోన్ ట్యాపింగ్‌తో అనేక మంది జీవితాలను కేసీఆర్ నాశనం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరపాలనిడిమాండ్ చేశారు అని అన్నారు.కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసీబీ రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చినా కేసీఆర్ కు ఎందుకు నోటీసు లివ్వలేదు? అని ప్రశ్నించారు.కేసీఆర్ కు, కేటీఆ ర్ కు నోటీసులివ్వడానికి ఎందుకు వెనుకాడు తున్నారు?మీ ఇద్దరి మధ్యనున్న రహస్య ఒప్పంద మేంటి? అని ప్రశ్నించారు.నాపై కేసీఆర్ ప్రభు త్వం 109 కేసులు పెట్టింది.సీఎం ఆఫీస్‌ను అడ్డాగా చేసుకుని మేం ఫోన్లో మాట్లాడుకునే విషయాలన్నీ విన్న నీచుడు ప్రభాకర్ రావు అని అన్నారు.ప్రభాకర్ రావుకు రాచ మర్యాదలు ఇవ్వడం ప్రభుత్వం మానుకోవాలి.అతను ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాడని నేను 100 సార్లు చెప్పినాను అని అన్నారు.టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో అర్ధరాత్రి ఇంట్లోకి వచ్చి నేను నైట్ డ్రస్ తో ఉన్నానని తెలిసినా ప్రభాకర్ రావు ఆదేశాలతోనే నన్ను అరెస్ట్ చేశారు.ప్రభాకర్ రావు తో పోలీసులు ఇదే విషయంపై ఫోన్లో మాట్లాడు తుంటే స్వయంగా నేనే విన్న అనిఅన్నారు.కేసీఆర్ పాలనలో మీడియాసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు.జర్నలిస్టులు సైతం వాట్సాప్, ఫేస్ టైం, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే దుస్థితి తీసుకొ చ్చారు.వాట్సాప్ కాల్ ను కూడా ట్యాప్ చేసిన మూరు?డు ప్రభాకర్ రావు అనిఅన్నారు.కేసీఆర్, కేటీఆర్ లను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్ని స్తోంది.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది.అందుకే కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులివ్వడం లేదు.ప్రభాకర్ రావు అమెరికా నుండి ఇండియాకు వచ్చే ముందే కేటీఆర్ యూఎస్ వెళ్లింది నిజం కాదా?కేటీఆర్ అమెరికా వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి సరెండర్ అయ్యారు అని అన్నారు.బీఆర్ఎస్ ను గద్దె దించింది బీజేపీ పార్టీయే...కేసీఆర్ మెడలు వంచేలా పోరాటాలు చేసిందే బీజేపీ..బీఆర్ఎస్ తో అండర్ స్టాండింగ్ ఉంటే ఎందుకు పోరాటాలు చేస్తాం...ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణకు మేం సిద్ధం...కేంద్రం నేరుగా సీబీఐ విచారణ జరిపే అవకాశం లేదు కాబట్టే ఆగుతున్నాం...లేకుంటే ఎప్పుడో ఫోన్ ట్యాపింగ్ నిందితులందరినీ గుంజుకుపోయి చట్ట ప్రకారం బొక్కలో వేసే వాళ్లం అని అన్నారు.

# ప్రభుత్వ సాయంతో సాగుకు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో పెట్టింది.

**- రైతులకు రూ. 370 కోట్ల రుణమాఫీ.**

సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముగింట్లో శాస్త్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 46,535 మంది రైతులకు 370 కోట్ల 86 లక్షల రుణ మాఫీ చేసింది.

**- ముందస్తుగానే కొనుగోళ్లు పూర్తి..**

రైతుల ఆరుగాలం కష్టం ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిని నష్టపోవద్దనే ఉద్దేశంతో జిల్లాలో ముందస్తుగానే 244 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 624 కోట్ల విలువైన 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 44,767 మంది రైతుల నుంచి రూ సేకరించారు.

**- ఎలాంటి పరిమితులు విధించకుండా..**

జిల్లాలోని 13 మండలాల్లోని 1,22,019 మంది రైతులకు 133,53,84,248 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసా ను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్మించినట్లు స్పష్టం చేశారు.

**-రైతు భరోసా పడింది.. రుణమాఫీ అయింది.**

**- షేరి స్వామి, హన్మాజీపేట,**
**వేములవాడ రూరల్ మండలం**



నాకు రెండు ఎకరాల 17 గుంటల భూమి ఉన్నది. ఖరీఫ్ సాగు కోసం పనులు చేసుకుంటున్న. రాష్ట్ర ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో 14,550 వేలు జమ చేసింది. అలాగే నాకు ఇటీవల రూ. ఒక లక్ష 50 వేల రుణమాఫీ అయింది. నాకు ఆర్థికంగా మద్దతుగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు.

**-ఎరువులు.. విత్తనాలకు వాడుతాము.**

**- నాగండ్ల సుజాత, నిమ్మపల్లి,**
**కోనరావుపేట మండలం.**



నాకు ఒక ఎకరం 22 గుంటల భూమి ఉంది. ప్రజా ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో 9300 జమ చేసింది. ఇప్పుడు పంటలకు అవసరమైన ఎరువులు, వితనాల కోసం వీటిని వాడుతాము. ఈ సీజన్ లో ఉపయోగపడేలా డబ్బులు వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు.

# యోగాతో ఆరోగ్యం ప్రశాంత జీవనం సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీ య యోగా దినోత్సవ వేడుకలుచిన గొప్ప గౌరవమని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యత ను గుర్తించి ప్రత్యేక గుర్తింపునిచ్చాయని తెలి పారు. చేసే పనిపై శ్రద్ధ పెంచుకోవడానికి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు తదితర ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలం గాణ పోలీసు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి మిషన్ పరివర్తన్ లో భాగంగా, జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాల ని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతకు వాటి దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసి చైతన్యం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటం లో భాగస్వామ్యులై డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీసు కమిషనర్ తో పాటు యోగా కార్యక్రమం లో పాల్గొన్న అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు విజయ్ కుమార్, వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సదన్ కుమార్ , రిజర్వు ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు జి.ఎస్. అరుణ్ కుమార్ (స్టేట్ టీచర్స్ కో–ఆర్డినేటర్), జాగిరి రాజు (డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్), మాడికంటి సరస్వతి, 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలతో అధిక దిగుబడులు

**- ఉద్యాన, పట్టు పరిశ్రమల జిల్లా అధికారి శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**



రైతులు సాంప్రదాయ వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలు వేయడం వల్ల అధిక దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి రావిలాల శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లో గల రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలు, పథకాల పై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన పంటలు పండ్లు, కూరగాయలు, పూలు, సుగంధద్రవ్యాలు, పసుపు, అల్లం వంటి పంటల నుండి రైతులకు అధిక దిగుబడులు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ పంటలు వేయడం వల్ల రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తుందని తెలిపారు. అనంతరం జమ్మికుంట కెవికె శాస్త్రవేత్తలు జి. వేణుగోపాల్ మాట్లాడుతూ... బంతి, మల్లె, అరటి, బొప్పాయి, గులాబీ పూల సాగు గురించి రైతులు అవగాహన చేసుకుని సాగు చేయాలని అన్నారు. హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి సి. భూమిరెడ్డి మాట్లాడుతూ... సాంప్రదాయ పంటలకు బదులుగా ఆదాయం వచ్చే పంటలను చేసుకోవడానికి పంట మార్పిడి చేసుకోవాలని అన్నారు. హుజురాబాద్ ఉద్యాన అధికారిని బి. మంజువాణి మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యాన పథకాల కోసం రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. సెరికల్చర్ ఏడి రషీద్ మాట్లాడుతూ... పట్టు పురుగుల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ లు నిఖిల్, అనూష, సౌమ్య, స్రవంతి, ఏఫ్.పి.ఓ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఆయిల్ ఫామ్ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వేణు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మంజూరైన లబ్ధిదారుల వివరాలు, ఫోటో వంటివి అప్లోడ్ చేయాలని తెలిపారు. అన్ని ఇండ్లకు జియో ట్యాగింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఏఈలు, వివిధ మున్సిపల్ కార్యాలయాల నుండి కమిషనర్లు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తుల అభివృద్ధి కోసం కృషి

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణం లో వీధి వ్యాపా రం చేసుకునే వ్యాపారస్తుల అభివృద్ధి కోసం మెప్మా ద్వారా కృషి చేస్తున్నట్లు హుజురాబాద్ మున్సి పల్ కమిషనర్ కే. సమ్మ య్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా పురపాలక సంఘం పరిధిలో చిరు వ్యాపారాలను నిర్వహించే వ్యాపార స్తుల అభివృద్ధి కొరకు వీధి విక్రయదారుల కమిటి సమావేశమును జరిపా రు. చిరు వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధి కొరకు వ్యాపారస్తులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించి, వ్యాపార అభివృద్ధి మెరుగుపరచాలని కమిషనర్ సమ్మయ్య మెప్మా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, జూనియర్ సహాయ కులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా సిఎల్ఆర్పిలు జంపాల రమా దేవి, కరుమల్ల స్వరూప, ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరా జాన్సన్, ఎ.ఎన్. సిలలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



నగరంలోని కోరా జాన్సన్, ఎ. ఎన్.సి లలో జూన్ 21వ తేదీన యోగా దినో త్సవాన్ని పురస్కరించుకోని విద్యార్థిని విద్యార్థులు యోగా యొక్క విశిష్టతను, యోగ వలన కలిగే లాబాలని ఉపన్యాస రూపంలో వెల్లడించారు. యోగ వలన కలిగే మానసిక ఉల్లాసం కోసం ధ్యానం చేశారు. వివిధ ఆసనాల వలన కలిగే పొందే శరీర దారుఢ్యం ఆలోచనా పరిజ్ఞానం, రోగ నిరోధక శక్తిని పెంచే వివిధ రకాల ఆసనా లను ప్రదర్శించారు. తదుపరి యోగాకి సంబంధించిన వ్యాసరచన పోటీల ను, డ్రాయింగ్ పోటీని నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ , వంగళ సంతోష్ రెడ్డి పాల్గొని యోగా చేయడం వలన విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని పెంపొందించవచ్చని, మానసిక శారీరక ధ్రుడత్వాన్ని పెంచ గలమని, మంచి ప్రశాంతమైన నిద్రని పొందగలమని పేర్కొన్నారు. ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యారులకు పాఠశాల యాజమాన్యం బహుమతుల ప్రధానం చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టుతో పోలీసుల బందోబస్తు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలిస్తున్న నేపథ్యంలో హుజు రాబాద్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను శనివారం హుజురాబాద్ పట్టణంలో పోలీసులు బందోబస్తు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు, కొంత మంది హన్మకొండకు తరలి వెళ్లిన నేపథ్యంలో హుజురాబాద్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందు జాగ్రత్తగా ప్రహార కాశారు.

## పదవి బాధ్యత స్వీకరించిన మంత్రి అడ్లూరికి సుడా ఛైర్మన్ సన్మానం

**సూర్య, కరీంనగర్**



హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీక రించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సుడా ఛైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 22 జూన్ 2025


# యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో శనివారం సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ ఉరుకులు పరుగులతో కూడిన ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధం అన్నారు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు యోగా సాధనను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నాయీమ్, జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ,సహాయ నోడల్ అధికారులు డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ సాయి దీప్తి, డిపిఎం తిరుపతి, రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అజ్మీర్ రామదాసు,పతాంజలి యోగ సమితి సీనియర్ సలహాదారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు గుడ్ల రవి, రాజేందర్ డి పి ఓ, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చేపలు బుచ్చయ్య, జనపల శంకరయ్య, పతాంజలి యోగ సమితి అధ్యక్షులు బిల్లా శ్రీకాంత్, అంతర్జాతీయ యోగ క్రీడాకారులు పెరుమండ్ల దేవయ్య, యోగాసనా స్పోర్ట్స్ సహాయ కార్యదర్శి చిటికెన శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆల్ స్టేయిల్ మార్షల్ ఆర్ట్ అధ్యక్షులు ఓడ్నాల శ్రీనివాస్,ఇందిరాపార్క్ నిత్య సాధన సాధకులు,కలెక్టరేట్ కార్యాలయం ఉద్యోగులు ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో క్షయ వ్యాధిపై అవగాహన

**- డాక్టర్ కార్తీక్**

**సూర్య బోయినపల్లి..**

మండల కేంద్రంలో క్షయ వ్యాధి పై అవగాహనను టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఆర్. కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ ,క్యాన్సర్, బీపీ, షుగర్ ,దీర్ఘకాళికా వ్యాధులు, మద్యపానం, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 96 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ చేశామని 45 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు. 15 మంది సింథమాటిక్ వాళ్ళని ఎక్సరే వేములవాడ ఏరియా హాస్పిటల్ కు పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికీ 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్థులకు నెలకి1000/- రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, బోయిన్పల్లి ఎంపీడీవో జయ శీల, సూపర్వైజర్లు, శశికుమార్, హేమలత, స్టాఫ్ నర్స్ మహేశ్వరి, ఫార్మసిస్ట్ రాజ్ కుమార్ ల్యాబ్ టెక్నీషియన్స్ అజాజ్ ప్రశాంత్, గంగాధర్, ఎం పి హెచ్ ఎ లింగం కుమార్, అశోక్, ఏఎన్ఎం ఉష దేవి వసంత, శ్యామల, ఆశలు లత, సరళ, శాంతా, పంచాయతీ సెక్రెటరీ అనిల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 1 వ ఇంటర్నేషనల్ యోగా డే వేడుకలు

**సూర్య బోయినపల్లి..**




ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షకులు శ్రీపతి కృష్ణహరి, బొడిగె అఖిల యోగా యొక్క ప్రాముఖ్యత, యోగా చేయడం వల్ల శారీరక , మానసిక ఆరోగ్యం మెరుగుదల,ధ్యానం వల్ల ఆధ్యాత్మిక పురోగతి కూడా కలుగుతుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ గారు, ఆయుష్ ఫార్మసిస్టు శ్రీనివాస్, FNO అఖిల ,PHC హెల్త్ సూపర్వైజర్ హేమలత, అల్లోపతీ ఫార్మసిస్ట్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ అజీజ్ , ప్రశాంత్, స్టాఫ్ నర్స్ మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ANM ఉషదేవి, ఆశాలు శాంత, లత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులు,అంతస్థుల కంటే విలువైనది 'విద్య'

**- ఎంపిడిఓ జయశీల**

**- చంద్ర ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్స్ కు సన్మానం**

**సూర్య బోయినపల్లి**



విలాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్ర ఎడ్యూకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో టాపర్ గా నిల్చిన విద్యార్థులకు,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేసారు, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు మాట్లాడుతూ విద్యా దానం మహా దానం అని గ్రామీణ పాఠశాలలో విద్యార్థులను పై చదువుల్లో రాణించడం కోసం ప్రో త్సాహించడంలో చంద్ర ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉంటు ందని అన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిడిఓ జయశీల మాట్లాడుతూ విలాసాగర్ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధిం చడం,మరియు మండల టాపర్ గా ఈ పాఠశాల నుండే రావడం ఈ స్కూల్ ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం, సమాజంలో భూమి, భవనా లు,బంగారు ఆభరణాలు,విలువైన వస్తువుల కన్నా విద్య చాలా గొప్పదని ప్రతి విద్యార్థి విద్యనే ఆయుధంగా అనేక విజయాలు సాధించాలని అన్నారు, కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ సి రామరాజు–లక్ష్మి దంపతులు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, సీనియర్ టీచర్ వెంకటహనుమాన్, మోహన కృష్ణ, లక్ష్మయ్య, శోభారాణి, మధు సురేందర్ రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, శమంతకమని, స్వర్ణలత, క్లస్టర్ సీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**



ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను నాయకులు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య లు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఈ సందర్భంగా అన్నారు తన రచన ఉపన్యాస శైలితో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల మల్లయ్య, పోతరాజు నాగేశం, నల్మాస్ రవీందర్ రెడ్డి, బత్తుల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు

## మాధకద్రవ్యాల నివారణకు పోలీసు జగిలాలతో ఆకస్మిక తనిఖీలు

**-గంజాయి,మత్తు పదార్థాలు కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవు**

**- టాస్క్ ఫోర్స్ సీఐ నరేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మాధకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ అవగాహన వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాప్ లు,బస్టాండ్,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ జగిలాలతో ,టాస్కోఫోర్స్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా టాస్కోఫోర్స్ సి.ఐ నటేష్ మాట్లాడుతూ,జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాప్ లలో, బస్టాండ్ ప్రాంతాల్లో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ జగిలాలతో ,టాస్కోఫోర్స్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, ఇతరులకు విక్రయించినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కేటీఆర్ పై గజ్జల కాంతం వ్యాఖ్యలు సరైంది కాదు

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్**

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత గజ్జల కాంతం చేసిన అనుచిత వ్యాఖ్యలను వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, యువతకు రోల్ మోడల్ మాజీ మంత్రి కేటీఆర్ కు హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో మీడియా ముందు చూపించు.. లేకుంటే ముక్కు నేలకు రాసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా నీ పార్టీలో కూడా తల్లిలాంటి మహిళ నేతలు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయావా కాంతం అంటూ ఏద్దేవా చేశారు. గతంలో కొండ సురేఖ కూడా హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టి యావత్ సినీ పరిశ్రమను అవమానపరిచిందని గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో నీ అంతు చూస్తామంటూ వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి చందు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, మల్లారం తిరుపతి, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలు ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు కరీంనగర్–కామారెడ్డి ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మండల కేంద్రానికి చెందిన వీఆర్ఏ బాధ రాములు, రాజన్నపేట గ్రామానికి చెందిన తిమోతి అనే ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ రమాకాంత్ 108 వాహనంలో గాయపడిన ఇద్దరినీ మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 22 జూన్ 2025



### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సేవల్లో

# రాష్ట్రంలోనే అగ్రస్థానంలో జగిత్యాల జిల్లా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అందించే ఓపి, వెల్ నెస్ సేవలు, జాస్ కమిటీ సమావేశాలు ఇతర అన్ని రకాల సేవలలో రాష్ట్రం మొత్తంలో జగిత్యాల జిల్లా వరుసగా ఏప్రిల్ మే మాసాల్లో స్థిరమైన సేవలు అందిస్తూ అగ్రస్థానంలో నిలిచింది. సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లాలో ప్రతినెల ప్రోగ్రాం అధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్టు అధికారితో పాటు, జిల్లా కార్యాలయంలోని సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలను సందర్శిస్తూ, రికార్డులను తనిఖీ చేస్తూ ఆరోగ్య సేవలు మెరుగుపరచడానికి, సిబ్బందికి ఎప్పటికప్పుడు



తగిన సూచనలు చేస్తూ తోడ్పాటునందించడం, సిబ్బంది అందరూ కూడా సహకరించడం వల్ల అభివృద్ధి సాధ్యమైనది అని అన్నారు. అలాగే కాలానుగుణ వ్యాదుల నివారణ, నియంత్రణలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, ప్రతిరోజూ సిబ్బంది, జ్వర సర్వే నిర్వహించడం, డ్రై-డే, పాటించేలా చేయడం, గతంలో జ్వరాలు అధికంగా నమోదైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టడం, గ్రామ మండల స్థాయిలో వివిధ ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు,మహిళా సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులను బాగస్వామ్యం చేస్తూ, ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు విరివిగా క్షేత్ర ప్రర్యటనలు చేయడం ద్వారా వైద్య ఆరోగ్య సేవల్లో గననీయమైన అభివృద్ధి సాధ్యమైంది. ఇందులో భాగస్వామ్యులైన, అధికారులకు, వైద్యాధికారులకు, ప్రోగ్రామ్ అధికారులు, పర్యవేక్షకులు,సిబ్బందికి, అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, సేవల్ని ఇలాగే కొనసాగించి జిల్లా ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య అధికారి డా. ఎన్. శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారులు డా.సమీయుద్దీన్, డా.ఏ.శ్రీనివాస్, డా.అర్చన, డా.జైపాల్ రెడ్డి, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి తులసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి

### - పుస్తకాల వ్యాపారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి పుస్తకాల వ్యాపారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. జగిత్యాలలోని ఏఐఎస్ఎఫ్ యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతోంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు, బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల




పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారు అన్నారు. ఇక పాఠ్యపుస్తకాల విషయంలో, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200కే దొరికే పుస్తకాన్ని రూ.600కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయల మేర డబ్బులు వసూలు చేస్తున్నారు అని ఆరోపించారు.ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారిలు ప్రతి పాఠశాలపై సమీక్ష జరిపి, ఫీజుల వివరాలు, పుస్తక వితరణ వివరాలను సేకరించాలి. విద్యార్థుల భవిష్యత్‌ను డబ్బు కోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సమీర్, కౌన్సిల్ సభ్యులు గని, సంజయ్, పార్దు, నెహాల్, దిల్షాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### - యోగ మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలి - రాపర్తి లక్ష్మణ్

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని వాకర్స్ యూనియన్ (వ్యాయామ శాఖ)రాపర్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల నుండి 7 గంటల వరకు ఉత్సాహంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ యోగాను ప్రతిరోజు మనము సాధన చేసినట్లయితే ఆరోగ్యంగా మానసికంగా ఉండడానికి యోగ తోడ్పడుతుందని. రోజు వారి జీవన శైలి వ్యవహారాలు ధ్యానం శ్వాసభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు.యోగ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరి యోగ తమ ఇంటిలో అయిన చేయాలి అని



చెప్పారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఆరోగ్యం ఉంటే మనం సుఖంగా బ్రతుకుతాం. అందుకని ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రతిరోజు 24 గంటలలో ఒక గంట మన ఆరోగ్యం కోసం యోగాకు కేటాయించాలి అని తెలపడం జరిగింది.యువత ఫోన్లు మరియు మిగతా వ్యసనాలకు బానిసలు కాకుండ వ్యాయా మము నడక యోగ వైపున దృష్టి మల్లించాలని అని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి అని అన్నారు.యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని ఆచరించారు. మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యోగా కార్యక్రమం అనంతరం వాకర్స్ యూని యన్ సభ్యులు ఐదు మొక్కలను నాటారు అలాగే ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి వద్ద మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ యూనియన్ సభ్యులు గ్రామ ప్రజలు వివిధ శాఖల సభ్యులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జయశంకర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం జగిత్యాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సంకోజీ రమణ జయశంకర్ విగ్రహానికి పూలమాల సమర్పించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. జయశంకర్ త్యాగానికి గుర్తింపుగా వారిని తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తోగిటి గంగాధర్, మడకాపురం శ్రీనివాస్, శ్రీపెల్లి భూమయ్య, పడకండి నరహరి, గాజోజు శివకుమార్, కర్ర సంఘం అధ్యక్షులు కుంభోజి నారాయణ, రంగోజి నారాయణ, కొత్తపెల్లి శ్రీనివాస్, కోరకంటి రాము, కొమ్మరోజు రాజేందర్, శ్రీమంతుల హనుమన్లు,నాంపల్లి కారామస్వామి, పాలోజీ సత్యం శ్రీగాదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ రావు జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణ రావు జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జారపు శ్రీనివాస్, పూదరి నర్సగౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, సోమిడి శివ, నరేష్, కంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మానవ జీవితం కాలంతోపాటు వేగంగా ప్రయాణిస్తుందని, దీంతో అనేక అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు దరిచేరుతున్నాయని, వీటిని అధిగమించడానికి యోగ సరైన మార్గమని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం మెరుగుకావడతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన యోగ మాస్టరు బండ్ల భాస్కర్ విద్యార్థులతోపాటు అధ్యాపకుల చేత పలు యోగాసనాలను వేయించి వాటి ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో యోగ దినోత్సవ వేడుకలు

### - యోగ చేయడం వల్ల ఏకగ్రతపెరుగుతుంది - విజయేంద్ర

**సూర్య కొడిమ్యాల**




కొడిమ్యాల శనివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఉమ,బీజేపీ యువనాయకులు బోగ.రాకేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 22 జూన్ 2025 5


# అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం

## - సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారంపై గ్రామ సభ
## - కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శని వారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో సింగరేణి ఆర్జీ-1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమిపై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా




లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందని అన్నారు. రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీనిపై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి ఎం.సురేష్, ఆర్జీ-1 జీఎం దొనకొండ లలిత్ కుమార్, తహసిల్దార్ పి. సుమన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత అందరి సామాజిక బాధ్యత

## - అదనపు డిఆర్డిఓ రవీందర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం మనందరి సామాజిక బాధ్యతని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు. శనివారం సెర్ప్ లోని డిపిఎం లు, ఏపిఎంలు, సిసిలు మెప్మా సిబ్బందికి ఏర్పాటు చేసిన ఉల్లాస్ యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మహిళల అక్షరాస్యతలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన సెర్ప్, అడల్ట్ విద్యా, తెలంగాణ ఓపెన్ స్కూల్, 2 సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో 100% సాధించాలని కోరారు. జిల్లాలోని స్వశక్తి సంఘ మహిళలను కేంద్రంగా ముందుగా అక్షరాస్యులని చేయటం కొరకు ఇప్పటికే 90% సర్వే పూర్తి చేయటం జరిగిందని మరో రెండు మూడు




రోజుల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసి "ఉల్లాస్" యాప్ లో ఎంట్రీ చేయాలని ఆయన కోరారు. సర్వే పూర్తి చేసాక ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక చదువుకున్న మహిళ వాలంటీర్ గా ముందుకు వచ్చి నిరక్షరాస్యులం దరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా చదవటం, రాయటం వచ్చిన మహిళల్ని, ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు రాయటం కొరకు అడ్మిషన్లు చేయించాలని ఆయన కోరారు. మహిళల కుటుంబాలలో ఉన్న 18 సం..ల కంటే తక్కువ ఉన్న దివ్యాంగుల పిల్లల వివరాల్ని కూడా ఈ సర్వేలో సేకరించి మండల కేంద్రాల్లోని "భవిత" కేంద్రాలకు అనుసంధానం చేసి వారికి ఫిజియోథెరపి, స్పీచ్ థెరఫి లాంటి సేవల్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హైదరాబాద్లో శిక్షణ పొందిన అడల్ట్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన సిఆర్పిలు సెర్ప్, మెప్మా సిబ్బంది అందరికి "ఉల్లాస్" యాప్ లో ఎంట్రీ కొరకు అవగాహన కల్పించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపిఒ శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శి హన్మంత్, జిసిడిఓ కవిత, సెర్ప్ డిపిఎం కె.రవిలు,ఏపిఎంలు, సిసిలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరణంలోనూ బంక సర్వేశం మహోపకారం

## - ఇద్దరికి చూపునిచ్చిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



పెద్దపెల్లి జిల్లా కమాన్పూర్ మండల్ కాలనీ లో నివసించే బంక సర్వేశం అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, శుక్రవారం రాత్రి అనారోగ్యం తో మృతి చెందగా, ఆయన కళ్ళు సజీవంగా వుండలనీ శనివారం ఉదయం ఆయన నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి మృతుని నేత్రాలను భార్య రాధ కుమారులు కోడళ్ళు జగన్ జయ సతీష్ కమల శేఖర్ లాస్య కూతురు అల్లుడు శ్రీలత శ్రీనివాస్ దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్య



క్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, పట్టణ అధ్యక్షులు వెల్లి అనంతరాములు మహిళా అధ్యక్షురాలు కవిత OC-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జి రాజశేఖర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలోసదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఓసి అసిస్టెంట్ మేనేజర్ వినాయక కమాన్పూర్ అధ్యక్షులు నరసింహా చారి యునియన్ నాయకులు ఓసి ఉద్యోగులు బంధువులు పాల్గొని ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆగస్టు 15 నాటికి జిల్లాలో భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలో ఎలిగేడు మినహా మిగిలిన మండలాల్లో ఉన్న 200 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి భూ సమస్యల పై 15 వేల 916 దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీటిని పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.

# నిజాయితీ నిలుపుకున్న రాజేశం

**సూర్య ఎలిగేడు**



మండలంలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన పోలు రాజేశం అను వ్యక్తికి సుల్తానపూర్ మామిడి తోట దగ్గర సెల్ ఫోన్ దొరకగా అట్టి సెల్ ఫోన్ను ఒక భాధ్యత గల పౌరునిగా తీసుకువచ్చి ఎలిగేడు పోలీస్ స్టేషన్లో అందించినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు అట్టి ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఆచూకీని కనుక్కొని అతడు జమ్మికుంటకు చెందిన ఎంగల అభిలాష్ అని, బీరప్ప పట్నాల కోసం తన బంధువుల గ్రామము అయిన లలిత పల్లికి వచ్చే క్రమంలో తన ఫోన్ పోగొట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ క్రమంలో శనివారం రాజేష్ చేతుల మీదుగా బాధితుడికి ఫోన్ అందజేసినట్లు ఎస్సై తెలిపారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించినందుకు రాజేష్ను ఎస్ఐ సత్యనారాయణ శాలువాతో సత్కరించి అభినందించారు.

# జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులుగా ఎం.ఎ.హెచ్. జావెద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షునిగా ఎం.ఎ.హెచ్.జావెద్ను నియమించినట్లు పెద్దపెల్లి పట్టణ అధ్యక్షులు ఎంఏ మోహిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జిల్లా అధ్యక్షునిగా నియామకమైన జావేద్ జమాతే ఇస్లామీ హింద్ కార్యక్రమాలను ప్రజల్లో ముందుకు తీసుకెళ్లి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా నూతనంగా ఎన్నికైన జావేద్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన జమాతే ఇస్లామి హింద్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# జర్నలిస్టు వృత్తి గౌరవ ప్రథమైనది

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జర్నలిస్టు వృత్తి సమాజంలో గొప్ప గౌరవ ప్రదమైనదని మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నిదానపురం దేవయ్య, పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఓద్నాల శ్రీనివాస్ లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలి శివప్రసాద్ వారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషదాయకం అన్నారు. వారి వెంట నాయకుడు మాదాసి చందు, సారంగపాణి, జక్కిన బోయిన కనకయ్య, బర్ల తిరుపతి, దాసరి రాజయ్య తదితరులున్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

## - ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు
## - ఏసిపి మాధవి

**సూర్య, హుజురాబాద్**

నేటి యాంత్రిక జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం తప్పనిసరిగా ప్రతి వ్యక్తి ఆలోచించాల్సిన అవసరం ఉందని యోగాతో అందం, ఆనందం, ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, కోర్టు సముదాయ భవనంలో, సబ్ జైల్‌లో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, సింగాపూర్ కిట్స్ కాలేజీలో, బిజెపి ఆధ్వర్యంలో, వికాస తరంగిణి ఆధ్వర్యంలో, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఏసిపి మాట్లాడుతూ... భగవంతుడు మానవ జన్మ మనకు ఇచ్చినందుకు ఆరోగ్యం కాపాడుకోవాలని, ఆరోగ్యానికి మించిన ధనం లేదని అన్నారు. ఒకసారి మనిషి అనారోగ్యానికి గురైతే ఆ వ్యక్తితో పాటు ఆ కుటుంబ సభ్యులు ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతారని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ యోగ జీవన విధానంలో భాగం కావాలని, అప్పుడే ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండగలుగుతారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ... యోగా మన జీవిత గమనాన్ని మారుస్తుందని, మన జీవితంలో ఒక భాగంగా యోగాను మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ టి. కరుణాకర్, యోగా గురువు శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.



నారాయణ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రావు, డాక్టర్ రవీందర్ రావు, డాక్టర్ షబానాజీ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, వాకర్స్ అధ్యక్షులు అధ్యక్షులు హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

**- కోర్టు ఆవరణలో...**

యోగా దినోత్సవం వేడుకలు హుజురాబాద్ కోర్టు సముదాయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి పద్మ సాయి శ్రీ, ఏసిపి మాధవి, సిఐ కరుణాకర్, బార్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, రమేష్, శ్రీనివాస్, రవీందర్ గౌడ్, సిహెచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**- హుజురాబాద్ సబ్ జైలులో...**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ సబ్ జైలులో జైలర్ నాంపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో ఖైదీలు యోగా చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు కొన్ని రాజిరెడ్డి, ఎండి. రఫీ నగదర్, దేవేందర్ రెడ్డి, రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**- డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ ఆధ్వర్యంలో...**

యోగా దినోత్సవం వేడుకలు శనివారం డిప్యూటి డిఎం, హెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, డాక్టర్ జరీనా, డాక్టర్ రవీందర్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, విజయేందర్ రెడ్డి, సత్యం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**- సింగాపూర్ కిట్స్ కాలేజీలో...**

హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ ఐవి రమేష్ కుమార్ విద్యార్థులకు యోగా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, మేజర్ డాక్టర్ కె. రవీంద్రబాబు, డాక్టర్ జాన్సన్, డాక్టర్ వీరు నాయక్, గుంటి శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**- బిజెపి ఆధ్వర్యంలో...**

యోగా దినోత్సవం వేడుకలు హుజురాబాద్ డిసిఎంఎస్ కాంప్లెక్స్ ఆవరణలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తూర్పాటి రాజు, కొమురవెల్లి సదానందం, కొలిపాక శ్రీనివాస్, రాజిరెడ్డి, ఇలాసాగరం వీరస్వామి, యోగా మాస్టర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ వసతి గృహాల నిర్మాణానికి భూమిని కేటాయించాలి

## - బీసీ సంఘాల జేఏసీ వినతి పత్రం

**సూర్య కరీంనగర్**

బీసీ సంక్షేమ వసతి గృహాల నిర్మాణానికి భూమిని కేటాయించాలని కరీంనగర్ మండల రెవెన్యూ అధికారి ఇప్ప నరేందర్‌కి బీసీ సంఘాల జేఏసీ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరిగింది. కరీంనగర్‌లోని నాలుగు కళాశాల స్థాయి బీసీ బాలుర, నాలుగు కళాశాల స్థాయి బీసీ బాలికల వసతి గృహాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి వీటికి ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి భూమిని కేటాయించాలని కరీంనగర్ మండల రెవెన్యూ అధికారికి బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ నగరంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలో ఎకరాల కొద్ది ప్రభుత్వ




భూమి ఉండగా ఇలా ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాలలో లక్షలాది రూపాయల అద్దె చెల్లించుతున్నాయి ప్రభుత్వం వెంటనే నగరంలోని అన్ని బీసీ సంక్షేమ వసతి గృహాలకు పక్కాభవనాలు నిర్మించాలని దాని కొరకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం.బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం ప్రైవేట్ భవనాలలో సౌకర్యాలు సరిగా లేకపోవడం అలాగే ప్రభుత్వం ఏళ్ల తరబడి అద్దె బకాయిలు చెల్లించకపోవడం అలాగే ఇంటి యజమానులు భవనాలను ఖాళీ చేయమని ఇబ్బంది పెట్టడం జరుగుతుంది దీని దృష్ట వెంటనే అన్ని ప్రభుత్వ బీసీ వసతి గృహాలకు భూమిని కేటాయించాలని అలాగే ప్రభుత్వం నిర్మాణానికి నిధులు కేటాయించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశి పెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, బత్తుల మల్లేశం, మంతెన కిరణ్ మియాపూర్ రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ఐవివై పాఠశాలలో అట్టహాసంగా జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

## - ముగిసిన విద్యార్థుల పుస్తక సమీక్ష

**సూర్య కొత్తపల్లి**



స్థానిక సీతారాంపూర్ లోని ఐవివై(సి.బి.ఎస్.ఈ) పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. వ్యవస్థాపకులు పసుల మహేష్, డైరెక్టర్ పసుల జయశ్రీ, ప్రిన్సిపల్ కోల మాలతి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఢిల్లీలోని ఆయుష్ మంత్రిత్వ శాఖ MDN IY నుండి శివ మాధవి సర్టిఫైడ్ YCB లెవెల్ -2 యోగా బోధకురాలు, ప్రవీణ, ప్రణయ పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ 2015 నుండి ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటామని ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీర శుద్ధి,మానసిక నిబద్ధత, ప్రశాంతత,శరీరానికి ఆరోగ్యాన్ని కలిగించి ఒత్తిడిని తగ్గిస్తుందని వ్యక్తి సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.తదుపరి శివ మాధువి విద్యార్థులచే ఓంకారంతో కార్యక్రమాన్ని ప్రారంభించి జ్ఞానముద్ర, ప్రాణాయామం, తడాసనం, భుజంగాసనం, పవనముక్తాసనం,వజ్రాసనం,బద్ధకోనసనం, శీతలసనం, పద్మాసనం, సూర్య నమస్కారం మొదలగు ఆసనాలు విద్యార్థులచే చేయించి వాటి ప్రత్యేకతను తెలిపారు.అనంతరం విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా పాఠశాల యజమాన్యం గ్రంథాలయం నుండి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,రామాయణం,మహాభారతం, హరీ పోటర్, ది లిటిల్ ప్రిన్స్, ఇకిగై, పంచతంత్ర కథలు,వింగ్స్ ఆఫ్ ఫైర్ తదితర పుస్తకాలను ఇవ్వగా సెలవులలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వాటిని చదువుకొని పాఠశాల ఆవరణ అసెంబ్లీలో పుస్తక సమీక్ష ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# మల్లాపూర్ గ్రామంలో యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో స్వయం సేవకులు బోనాల మోహన్ పర్యవేక్షణలో యోగా శిక్షకులు మురళి శిక్షణలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఏమెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము

## - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణా రావు

**సూర్య కరీంనగర్**



శంషాబాద్ విమానాశ్రయంలో ఏమెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి వరంగల్ సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణా రావు ఖండించినారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రశ్నించినందుకు కౌశిక్ రెడ్డిపై పాలక పార్టీ ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు నమోదు చేస్తోంది. బిఆర్ఎస్ పార్టీ క్యాడర్‌లో భయాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ పార్టీ కౌశిక్ రెడ్డి వంటి నాయకులను అరెస్టు చేస్తోంది, కానీ బిఆర్ఎస్ క్యాడర్ ఏదైనా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది, కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో హైలాండ్ జంక్షన్ నిర్మాణం చేయాలి

## - కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**



అగ్రిమెంట్, నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణా లతో పద్మానగర్ హైలాండ్ జంక్షన్ నిర్మాణం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా శనివారం రోజు నగరంలోని పద్మానగర్ జంక్షన్‌ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. హైలాండ్ జంక్షన్ డిజైన్ మ్యాప్‌ను పరిశీలించి, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీసారు. అనంతరం జంక్షన్ ప్రణాళికలను తనిఖీ చేశా రు. హైలాండ్ జంక్షన్ నిర్మాణంపై అధికారులు, కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడు తూ...పద్మానగర్ హైలాండ్ జంక్షన్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభం చేసి, వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలన్నారు. చేసే పనిలో తగిన నాణ్యత ప్రమాణాలు పాటించి, జంక్షన్ సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జంక్షన్ అభివృద్ధి లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. ఈఈలు సంజీవ్ కుమార్, యాదగిరి, డీఈలు లచ్చిరెడ్డి, అయూబ్ ఖాన్, వర్క్ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవనానికి యోగ అవసరం

## - ఏబిజిపి

**సూర్య కరీంనగర్**




అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ కరీంనగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన సామాజిక కార్యకర్త దావునూరి మురళి మాట్లాడుతూ మానవ జీవనం ఆరోగ్యంగా ఉండాలంటే జీవితంలో యోగ అంతర్భాగం కావాలని, తద్వారా ఆరోగ్య భారత్ సాధ్యమౌతుందని తెలి పారు. అంతర్జాతీయ యోగ దినోత్సవంను ప్రపంచం ముందు ఉంచి ప్రపంచ దేశాలను ఏకం చేసే సత్తా భారత్‌కి దక్కిందని, తద్వారా భారత్ విశ్వగురు పాత్ర వహిస్తుందని చెప్పారు. మానసిక ఎదుగుదలకు, ఆరోగ్యవంతంగా ఉండడానికి యోగ జీవితంలో ఒక భాగం కావాలి అప్పుడే ఆరోగ్య భారత్ సార్తకం అవుతుంది.అనంతరం యోగ మాస్టార్ సాయిలు కారిక్రమానికి వచ్చిన వారికి యోగ ఆసనాలు నేర్పించి వాటి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కారిక్రమంలో ఏబిజిపిబాద్యులు నాగమల్ల సురేష్, నలువాలా రాజేందర్,జి.సత్యనారాయణ రావు శ్రీధర్, రాంమోహన్, డి. శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్,డి. సంతోష్,సంతోష్, ఐలయ్య, రాంరెడ్డి, శోభరాణి, ఉదయ,సుమలత,అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భారత వారసత్వ ప్రతీక యోగా

## - 'సుడా' చైర్మన్ నరేందర్ రెడ్డి - క్రీడా పాఠశాలలో ఘనంగా యోగా డే వేడుకలు

**సూర్య కరీంనగర్**




భారతదేశ వారసత్వ సంపదకు ప్రతీక యోగా అని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. జిల్లా యువజన క్రీడా శాఖ, కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పురాణ ఇతిహాసాల నుండి యోగాకు మన పూర్వీకులు విశేష ప్రాధాన్యం ఇచ్చిన ఫలితంగా అంతర్జాతీయ వేదికపై భారత్ అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు. యోగా సాధనతో శరీరం, మనస్సు, ఆత్మల సంయమనంతో నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఇందుకోసం ప్రతి కుటుంబం యోగాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యోగాతో అద్భుత జీవన విధానాన్ని ఆవిష్కరించుకోవచ్చన్నారు. యోగాతో ప్రపంచవ్యాప్తంగా భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు లభించింది అన్నారు. యోగాను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాల ప్రార్థన వేళలో యోగాను తప్పనిసరి చేసిందన్నారు. రాష్ట్ర యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ వ్యక్తి పరిపూర్ణతకు సంపూర్ణ ఆరోగ్యానికి యోగ దోహదపడుతుందన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ యోగా క్రీడాకారులకు కరీంనగర్ అని ఈ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని కోరినారు. జిల్లా యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూయోగ అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. నా అనే భావన బదులు మనం అనే భావనతో మానవీయత ఫరిడవిల్లుతుందన్నారు అనంతరం అతిథిలతోపాటు కరీంనగర్ క్రీడా పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఇతర యోగ సాధకులు అందరూ యోగాసనాలు వేశారు. కార్యక్రమ అనంతరం అంతర్జాతీయ జాతీయస్థాయిలో పాల్గొన్న యోగా క్రీడాకారులను అతిథులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా యోగా సంఘం ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, జిల్లా సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి వేణుగోపాల్, కోచ్‌లు వి. కిష్టయ్య, పి.మల్లేశ్వరి, కోటేశ్వరరావు, ప్రియాంక, కల్పన, పవన్, సాయి కుమార్ కిరణ్, బాల భవన్ శిక్షకురాలు మంజుల, వాసుదేవ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో యోగా, మ్యూజిక్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ పట్టణంలోని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో యోగా డే, మ్యూజిక్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఆద్యంతం పాఠశాల చైర్మన్ రమణారావు ప్రోత్సాహంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా యోగాసనాలను, యోగా నృత్యగానాలను ప్రదర్శించారు. యోగా యొక్క ప్రత్యేకతను విద్యార్థులు చక్కగా వివరించారు. ధ్యానం, ప్రాణాయామం చేస్తూ వాటి విశిష్టతను వివరించారు. పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. దాని వల్ల మానవ ప్రపంచం ఆరోగ్యంగా వర్ధిల్లుతుందని, విద్యార్థులు ప్రతి ఒక్కరు యోగాసనాలను ప్రతిరోజు అభ్యసించాలని తెలియజేశారు. ఇది ఒక్క రోజు కార్యక్రమం కాదని, ప్రతిరోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు అనుసరించాలని, యోగాలో పాల్గొన్నవిద్యార్థులను అభినందించారు. యోగా డే, మ్యూజిక్ డే సందర్భంగా వివిధ రకాల ఆసనాలతో విద్యార్థులు చాలా చక్కగా అందరినీ అలరించారని, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులని అంతే కాకుండా తమ గానాలతో అందరినీ అలరింపచేసిన విద్యార్థులను అభినందించారు.

## జయశంకర్ బాటలో నేటి యువత నడవాలి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్, స్వర్గీయ కొత్తపల్లి జయ శంకర్ 14వ వర్ధంతి వేడుకలు శనివారం హుజురాబాద్‌లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పెన్షనర్ భవన్‌లో, బాలికల పాఠశాలలో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల కోసం పని చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని, తన జీవితాంతం తెలంగాణ ఏర్పాటుకు భావజాల వ్యాప్తి చేస్తూ కృషి చేశారని, ఆయన బాటలో నేటి యువత పయనించాలని పలువురు వక్తలు అన్నారు. ఈ సమావేశంలో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య, పాఠశాల హెచ్ఎం బి. తిరుమల, రవి, శంకర్, శుక్ల, వేల్పుల రత్నం, ఉపధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రోజా రాణి, అర్చన, జె. అవస్తి, మాధవి లత, శ్రీలత, మారుతి ప్రసాద్, విజయ, శ్రీనివాస్, స్వామి రావు, శ్రావణి, మ్యాక రాములు, జమున, శోభా రాణి, సదానందం తదితరులు పాలొన్నారు.

**- పెన్షనర్ భవన్‌లో..**

ప్రొఫెసర్, స్వర్గీయ జయశంకర్ 14వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పెన్షనర్ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన తెలంగాణ ఆవిర్భావానికి చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం అధ్యక్షులు ఎండి. ఉస్మాన్ పాషా, మాజీ కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్, గంజి జయవర్ధన్, కొన్ని రాజిరెడ్డి, లక్ష్మీ నారాయణ, గంద్ర సమ్మిరెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




నగరంలోని పారమిత విద్యా సంస్థలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వేడుకలలో భాగంగా పాఠశాల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి యోగాసనాలు వేసారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన యోగాసనాలు, యోగా ప్రాముఖ్యత ని తెలిపే నృత్యాలు అందరినీ ఆశ్చర్య పరిచాయి.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచానికి యోగాని పరిచయం చేసింది మన దేశమే అని, నిత్యం యోగా సాధన వల్ల ప్రతీ ఒక్కరూ జీవితంలో ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటారని, యోగా సాధన వల్ల విద్యార్థులు కూడా వారి చదువులలో మంచిగా రాణిస్తారని తెలిపారు. అలాగే ఈ వయసులో కూడా తను ఆరోగ్యంగా ఉండడానికి కారణం నిత్య యోగా సాధననే అని, తనువును మనసును ఏకం చేసేదే యోగా అని, ప్రతీ ఒక్కరు రోజూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు,ప్రసూన, రశ్మిత, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, కవితాప్రసాద్, సమన్వయకర్తలు, యోగా శిక్షకుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో యోగా దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో శనివారం రోజున జాతీయ సేవా పథకం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించామని కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రస్తుత జీవనశైలిలో యోగా, మెడిటేషన్ యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని వాటిని అలవర్చుకోవడం ప్రతి విద్యార్థి యొక్క బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ డిస్ట్రిక్ట్ టీచర్స్ కోఆర్డినేటర్ జె.రాజు, వాలంటీర్ బి.రామ్మోహన్ రెడ్డి విద్యార్థులచే పలు యోగ ఆసనాలు వేయించారు.చివరగా కార్యక్రమాన్ని మెడిటేషన్‌తో ముగించారు.కార్యక్రమం అనంతరం యోగా శిక్షకులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి.వినోద్ ,సిహెచ్.ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.సాయినాథ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్ జిఎస్.అరుణ్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ ఎండి కాలనీలో శనివారం యోగా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు యోగాసనాలు చేయడం జరిగింది. విద్యార్థులకు ధ్యానం ప్రాముఖ్యత మీద ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పరాంకుశం శ్రీనివాస్, పిడి బన్సీలాల్, ఉపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, అశోక్, రవి, సిఆర్పి శ్రీనివాస్,బిఈడి విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.



## సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా యోగా వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్‌లోని మంకమ్మతోటలో గల సిద్ధార్థ విద్యాసంస్థల లో ఘనంగా యోగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జూన్ 21వ తేదీన యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతినిత్యం యోగాసనాలు చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. యోగాసనాలు సూర్య నమస్కారాలు పద్మాసనం, వజ్రాసనం, తాడసనం ఇతర ఆసనాలు చేశారు. యోగాసనాల వల్ల మానసికోలాసం,విద్యపై ఆసక్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని కట్టారాంపూర్‌లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రస్తుత రోజుల్లో యోగా అనేది ఎంత ముఖ్యమో, యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవచ్చు అనేది విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఆ తర్వాత పాఠశాల యోగా టీచర్ గడ్డం మధు విద్యార్థులందరితో యోగాసనాలు వేయించి, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్చన, ఇన్చార్జ్ సందీప్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని పరిశీలించిన అధికారులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 431లో ఎకరాలు 6:30 గుంటల భూమి ఉండగా ఇందులో కొందరు భూమిని భూకబ్జా చేసి అక్రమ లేఅవుట్ ప్లాట్స్ చేసి విక్రయాలు చేస్తున్నారని విచారణ జరిపి ప్రభుత్వ భూమిని భూకబ్జా దారుల నుండి కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు కసుబోజుల వెంకన్న రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ సర్వేయర్ మనోజ్ రావు స్థల పరిశీలన చేసారు. వారం రోజుల లోపు ప్రభుత్వ భూమి సర్వే చేసి నివేదికను తహశీల్దార్‌కు, పై ఉన్నతాధికారులకు సర్వే కాపీ నివేదికను సమర్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, మైనారిటీ నాయకులు సలీంపాష, స్థానికులు పాల్గొన్నారు.

### అతి త్వరలో నెరవేరనున్న

# గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ

- కేంద్ర నిధులతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్రం సుముఖత
- రూ.77 కోట్ల వ్యయంతో 18 కి.మీల పొడువునా హైలెవెల్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్యే కవ్వంపల్లితో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**

గన్నేరువరం మండలం గుండ్లపల్లి పోతారం నుండి బావూపేట, ఖాజీపేట వరకు మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న మండల ప్రజల కల నెరవేర్చుతామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం సహకరిస్తే ఎప్పుడో గన్నేరువరం బ్రిడ్జి పూర్తయ్యేదని, రాజకీయ కక్షతో వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందికి గురిచేసిందని బండి సంజయ్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి హైలెవెల్ బ్రిడ్జి ప్రతిపాదనలు కేంద్రానికి వెళ్లాయన్నారు. మొత్తం రూ.77 కోట్లతో 18 కిలోమీటర్ల పొడవునా నిర్మించేందుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు. ఈ మేరకు కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఎఫ్ఐ) కింద ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయబోతున్నట్లు తెలిపారు. అతి త్వరలోనే కేంద్రం ఆమోదం తెలపనుందని, గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోందని తెలిపారు.



ఎమ్మెల్యే కవ్వంపల్లితో కలిసి తిమ్మాపూర్ రామక్రిష్ణానగర్ కాలనీకి విచ్చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కవ్వంపల్లితో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో మొత్తం 1 కోటి 10 లక్షల రూపాయల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పలు గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. ఒక్కో రోడ్డుకు సగటున 10 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని వివరించారు. అందులో భాగంగా తిమ్మాపూర్ మండలంలో ఈ ఏడాది 1 కోటి 10 లక్షల రూపాయలను ఖర్చు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.రోడ్లు, జాతీయ రహదారుల విస్తరణకు మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే CRIF కింద 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించగలిగినం. తెలంగాణలోనే అత్యధికంగా CRIF నిధులను తీసుకొచ్చిన ఘనత మన కరీంనగర్ పార్లమెంట్ దే. జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం. కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు చాలా ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. వాటి రూపురేఖలే మారిపోయినయ్. అతి త్వరలోనే కరీంనగర్-జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను కూడా ప్రారంభించబోతున్నం.అని పేర్కొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

**- ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి,ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా ఎస్పి అశోక్ కుమార్
- జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి, పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్‌లగా కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, రామ్ నరసింహా రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్, రవి, సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవాలి

- కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



యోగాను జీవన శైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు అని కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఇతరులతో కలిసి యోగా ఆసనాలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులు అందరూ ప్రతిరోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా అధికారులు, విద్యార్థులు,వివిధ విభాగాల ఉద్యోగులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



యోగా అందరికి అవసరమని, యోగా ద్వారా సుఖవంతమైన జీవితాన్ని గడపవచ్చని తద్వారా రోజు వారి కార్యకళాపాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా చేసుకోగలగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి యోగా దినోత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యోగా అనేది పురాతన శాస్త్రమని, ఈ శాస్త్రం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి లాభాలు చేకూరుతాయని కాని దీనిని ప్రతి ఒక్కరు సరియైన పద్ధతిలో యోగా శాస్త్రంలో తెలుపబడినటువంటి నియమావళిని పాటించినట్టైతే ఎటువంటి వైద్య సలహాలు అవసరముండదని అభిప్రాయడుతూ మన భారతదేశంలో ఆవిర్భవించినటువంటి ఈ యోగా శాస్త్రానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదని, దీనిని మన దేశంలోనే కాకుండ ఇతర దేశాలలో సైతం ఒక గొప్ప ప్రక్రియగా పరిగనిస్తున్నారని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ వేడుకలను చాలా గొప్పగా ఆదర్శనీయంగా నిర్వహించడం ఒక ఆనవాయితి అని ఆ ఆనవాయితిని ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షదాయకమని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు ఆసనాలు, ప్రాణయామం ఆసనాలు చాలా ఆకర్షనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. లైన్ మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్లపై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్.ఈ ఎన్.పి.డి.సి.ఎల్ మాధవ రావు, డీఈ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో

# మరో వినూత్న పవర్ ప్లాంట్ నిర్మాణానికి సింగరేణి శ్రీకారం

- 500 మెగావాట్ల పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి తొలి అడుగు
- డిపిఆర్ తయారీకి వ్యాప్కోస్‌కి పని అప్పగింత
- రామగుండం-1 ఏరియాలోని మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని నీటి సంపు ఆధారంగా ప్లాంట్ నిర్మాణం
- రాష్ట్రంలో ఇదే తొలి పీఎస్పీ ప్లాంట్
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ వెల్లడి



**సూర్య, సెంటినరీ కాలనీ**

వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం మేరకు రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ నేనావత్ బలరాం నాయక్ తెలియజేశారు. ఈ తరహా ప్రాజెక్టు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తుందన్న నమ్మకం తమకుందన్నారు. ప్లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

**- ప్రాజెక్టు వివరాలు ఈ విధంగా ఉన్నాయి**

సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్ కో స్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం జరుపుతుంది. జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్ ,ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డిపిఆర్ ను రూపొందించాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డీపీఆర్‌లో పొందుపరచనున్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ప్రత్యేకతలు ఈ పంపుడు స్టోరేజ్ ప్లాంట్ ఒక రకంగా చెప్పాలంటే జల విద్యుత్తు ప్రాజెక్టు తరహాలో పనిచేస్తుంది. జల విద్యుత్తు కేంద్రాలలో నీటి ప్రవాహ ఉధృతికి టర్బైన్లు తిరగడం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అయితే అక్కడ సహజ సిద్ధమైన జల పాతాల నీటిని ఇందుకోసం వినియోగిస్తారు. కాగా పంపుడు స్టోరేజీ ప్లాంట్లు ఎత్తైన ప్రదేశానికి తోడిన నీటిని కిందికి వదలడం ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిలవ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోనికి పగటి పూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడం వలన విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు కనుక దీనినీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటం వల్ల సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఉపరితలంపై నీటి నిల్వ కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు తో 23 మీటర్ల లోతు గల రిజర్వాయర్ డ్యామ్ ను నిర్మించనున్నారు. ఈ రిజర్వాయర్ లో 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణం గల నీటిని నిల్వ చేసి దీనిలో నుంచి పంపింగ్ కోసం 8 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని వినియోగిస్తారు. ప్రాజెక్టు వ్యయం సుమారు 3000 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాంతో పాటు డైరెక్టర్లు (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు, ఎల్ వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్),కొప్పుల వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని, జనరల్ మేనేజర్ (సిపిపి) ఐత మనోహర్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూర్ మండలం శ్రీనివాస నగర్ గ్రామంలోని వాగు నుండి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా తిమ్మాపూర్ మండల కేంద్రానికి తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్ను తిమ్మాపూర్ గ్రామ శివారులో కెనాల్ వద్ద పట్టుకోవడం జరిగిందని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.శ్రీనివాస నగర్‌కు చెందిన ఓర్సు విష్ణు, ఓర్సు సంపత్, పట్టుబడిన ట్రాక్టర్ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నాట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

## భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించింది

**- గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్**

**సూర్య గన్నేరువరం**



భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో శనివారం గన్నేరువరం మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ అని..యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని,శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని,ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతి రోజు కార్యక్రమంలాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎలేటి చంద్ర రెడ్డి,విలాసాగరం రామచంద్రం, ఆరికతం,అనిల్, పుల్లేల రాము, బండి తిరుపతి, గీకురు అంజయ్య, అటికేం రమేష్, గంట గౌతం,కాట్నపల్లి అజయ్, బద్దం శివారెడ్డి, బత్తుల సతీష్, దానమైన ప్రశాంత్, బుర్ర రామక్రిష్ణ, యువశక్తి యూత్ సభ్యులు శివ, సాయిగణేష్, సాగర్, అజయ్,యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజన్ హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా డే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్‌లోని విజన్ హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా డే పురస్కరించుకొని యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ యోగ అనేది ఈరోజు అంతర్జాతీయంగా ఎంతగానో ప్రాముఖ్యత పొంది, ప్రతి ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి ఒక మంచి సాధన. కావున విద్యార్థులు అందరూ ప్రతిరోజు యోగాన్ని తప్పకుండా ఆచరించవలసిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకట్, యోగా మాస్టర్ సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యోగ ఉన్నతమైన జ్ఞానాన్ని ఏకగ్రతను పెంపొందిస్తుంది

**సూర్య గంగాధర**




యోగ జ్ఞానానికి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, ఒత్తిడిని తగ్గించేందుకు, ఏకాగ్రతను పెంచేందుకు యోగ ఎంత అవసరమని యోగ గురువు విష్ణు అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి నరేంద్ర విద్యాలయం, పలు ప్రభుత్వ, ప్రవైట్ పాఠశాలలో జిల్లా విద్యా శాఖ ఆదేశాల ప్రకారం శనివారం యోగ ప్రాముఖ్యత వివరించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించి వాటి గురించి వివరించారు. యోగా ద్వారా ఏకాగ్రత, జ్ఞానం, ఆధ్యాత్మికత మెరుగుపడుతుందని అన్నారు.యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందనీ, ఒత్తిడిని తగ్గించి, వ్యాయామాలు మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి, ధ్యానం ద్వారా ఒకరు తమ గురించి తాము తెలుసుకోవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**సూర్య కరీంనగర్**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కోతిరాంపూర్ లోని గిద్దె పెరుమాళ్ళ గ్రౌండ్‌లో ఉదయం యోగా దినోత్సవం నిర్వహించారు. యోగాచార్యులు వనమాల రాజేశ్వర్ యోగా యొక్క నిర్వచనాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు. యోగ అనేది అష్టాంగములు, యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధిలతో కూడినదన్నారు. యోగ అనేది మనసు, బుద్ధి, శరీరం ఈ మూడింటిని ఏకీకృతం చేసి ఆత్మలో పరమాత్మను కలపడమే యోగ అని తెలిపారు. యోగా సాధనలో ముఖ్యమైన సూర్య నమస్కారాలు, ఆసనాలు, ముద్రలు, ప్రాణాయామంలను ఈ సందర్భంగా చేయించారు.మాధవ సేవా సమితి అధ్యక్షులు సిఎ,డి నిరంజనా చారి మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఒక భాగమని, మనకు ఉన్నంతలో ఆరోగ్యంపై శ్రద్ధ నియమాలు పాటిస్తూ జీవితాన్ని ఆనందమయంగా మనమే మలుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ కార్యవాహ ఆదరణీయ పాక సత్యనారాయణ, పురప్రముఖులు, మాధవ సేవా సమితి అధ్యక్షులు, కార్యదర్శి కామారపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్, సమితి సభ్యులు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**




11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం స్థానిక సిరిసిల్ల పద్మనాయక కళ్యాణ మండపంలో సామూహిక యోగా కార్యక్రమం ఆయుష్, పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరోగ్య శాఖ డిఎంహెచ్ఓ రజిత, రాజన్న సిరిసిల్ల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, నయీమ్జా,జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ,సహాయ నోడల్ అధికారులు డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత,డాక్టర్ సాయి దీప్తి,డిపిఎం తిరుపతి,రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అజ్మీర్ రామదాసు, డాక్టర్ పతాంజలి సమితి సీనియర్ సలహాదారులు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు గుడ్ల రవి తదితరులు పాల్గొనగా యోగ డే ప్రాముఖ్యతను వివరించారు.దయానందిన జీవితంలో యోగ యొక్క ఆవశ్యకత ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు.మన కుటుంబాన్ని మనం కాపాడుకోవాలి అనుకుంటే ప్రతి ఒక్కరు యోగా ద్వారా సాధ్యమవుతుందన్నారు.యోగ ద్వారా ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత సాధ్యమవుతుందన్నారు.



### ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై

# బ్యాంకర్లు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- యువతకు మరింత మెరుగ్గా స్వయం ఉపాధి కల్పనకు చర్యలు
- ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి
- 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం 4 వేల 890 కోట్ల రూపాయలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బ్యాంకర్లను ఆదేశించారు.శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో మార్చి 31, 2025 త్రైమాసిక డీసీసీ, డీ.ఎల్.ఆర్.సి. సమావేశం ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమున్న చోట నూతన బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.500 ఇండ్ల ఉన్న ఆవాసాలలో మొత్తం 323 బ్యాంకింగ్ అవుట్ లెట్‌లను జిల్లాలో ఏర్పాటు చేశామని అన్నారు.జిల్లాలోని బ్యాంకులు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని అన్నారు. క్యూఆర్ కోడ్ లేని వ్యాపారస్థులను గుర్తించి వారికి ఆ సదుపాయాల కల్పనతో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.జన ధన్ బ్యాంక్ ఖాతా దారులందరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, పి.ఎం.జె.జె.బీ.వై పథకాలలో నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు.పబ్లిక్ ఔట్ రీచ్ కార్యక్రమాల్లో వీటి పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే విధంగా అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 1519 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి 1093 కోట్లు, 196 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను దాదాపు 554 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న పంట రుణ లక్ష్యాలను నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఎం.ఎస్.ఎం.ఈ రంగానికి నిర్దేశించిన లక్ష్యంలో కేవలం 59 శాతం మాత్రమే రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెద్ద ఎత్తున చిన్న సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సహించేలా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో విద్య రుణాల పంపిణీ 16 శాతం, ఇంటి నిర్మాణ రుణాల పంపిణీ 70 శాతం మాత్రమే చేరుకోవడానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులో అందించే వివిధ విద్య రుణాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జూన్ 16 నాటికి 82 స్వశక్తి సంఘాలకు 8 కోట్ల 17 లక్షలు, మెప్మా కింద 118 సంఘాలకు 14 కోట్ల 50 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ఫ్ రుణాల పంపిణీ వేగవంతం చేయాలని, ఎం.సి.పి లను త్వరగా బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, 2024-25 సంవత్సరంలో స్టాండ్ అప్ ఇండియా క్రింద 16 యూనిట్లకు 2 కోట్ల రుణాలు మంజూరు చేశామని, ముద్రా రుణాల కింద 8 వేల 220 మంది లబ్ధిదారులకు 101 కోట్ల 24 లక్షల రుణాలు పంపిణీ జరిగినట్లు, పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ క్రింద 63 దరఖాస్తులను ఆమోదించామని తెలిపారు. కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించే దిశగా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి 13 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక మొత్తం 4 వేల 890 కోట్ల రూపాయల రుణాల పంపిణీ లక్ష్యంగా తయారు చేయడం జరిగింది. వీటిలో భాగంగా 92 వేల 428 మంది రైతులకు దాదాపు 1700 కోట్ల పంట రుణాల పంపిణీ, 22 వేల 525 మంది రైతులకు 1006 కోట్ల వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ, 10082 మంది రైతులకు 277 కోట్ల వ్యవసాయాధారిత రుణాల పంపిణీ, ఎం.ఎస్.ఎం.ఈ. రంగానికి 612 కోట్ల 30 లక్షల లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ప్రతినిధి వి. సాయితేజ్ రెడ్డి,డిడిఎం నాబార్డు దీలిప్ చంద్రా, యూ.బి.ఐ రీజనల్ హెడ్ డి. అపర్ణ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ టి.మల్లిఖార్జున్ రావు, డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, డి.వి.హెచ్.ఓ.రవీందర్ రెడ్డి జి.ఎం. డి.ఐ.సి. హనుమంతు, ఈ.డి.ఎస్ సి కార్పొరేషన్ స్వప్న, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల మున్సిపల్ పాలన అవినీతిని బయటపెడతాం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప**

**సూర్య సిరిసిల్ల టౌన్**



గత పది సంవత్సరాలుగా ప్రోటోకాల్ పాటించని వ్యక్తులు ఇప్పుడు వచ్చి ప్రోటోకాల్ గురించి మాట్లాడం విడ్డూరంగా ఉందని,తమ కుటుంబం చదువుకున్న కుటుంబమని మాకు ప్రోటోకాల్ ఎలా పాటించాలో తెలుసని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వరూప మాట్లాడుతూ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు.తాము చదువుకున్న వ్యక్తులమని తమకు ప్రోటోకాల్ గురించి పూర్తిగా అవగాహన ఉందన్నారు.10 సంవత్సరాలుగా మీరు పాటించని ప్రోటాకాలను తాను పాటిస్తున్నానని గుర్తు చేశారు.ఎంపీ నిధులతో మూడో వార్డులో పనులు ప్రారంభించినట్లు తాను చెప్పుకొచ్చానని ఆ విషయం తెలియక చక్రపాణి ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడని ఆరోపించారు. మూడవ వార్డ్ ప్రజలు అమాయక ప్రజలేం కాదని అన్ని గమనిస్తున్నారని వార్డు ప్రజలను నిలువున మోసం చేసిన ఘనత చక్రపాణికే దక్కుతుందన్నారు.గత ఐదేళ్ల మున్సిపల్ పాలన అవినీతిని త్వరలోనే బయట పెడతామని, కుటుంబ సభ్యులు అసైన్డ్ భూములను ఆక్రమించుకొని జైలు పాలు అయ్యారని, అసాంఘిక కార్యక్రమాలకు తెరలేపారని ఆరోపించారు.ఇంకొకసారి తమపై తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలుపు శ్రీదేవి, ఎల్లే లక్ష్మీనారాయణ, కాముని వనిత, కోడం అమర్నాథ్, సామల రోజా, కొడం అరుణ, కొడం సుధా, సాగర్ల లత, దుబాల వెంకటేశం, భీమవరం శ్రీనివాస్, ఆడెపు జగన్, నక్క నరసయ్య, కాజా మొయినుద్దీన్, బూట్ల మోహన్, వీర వేణి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలీస్ మీటింగ్

**- ఎస్సై రాజ్ కుమార్..**

**సూర్య బోయినపల్లి**



మండలం వరద వెల్లి గ్రామంలో శనివారం ఎస్సై రాజు కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ అవేర్నెస్,గంజాయి, సైబర్ క్రైమ్స్,సీసీ కెమెరాల ఏర్పాటు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమ పూజలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకొని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు, యజ్ఞం నిర్వహించారు.మహిళలు భారీగా తరలివచ్చి ఇట్టి కుంకుమ పూజలో పాల్గొన్నారు.వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు.

## నర్సరిల్లో రకరకాల మొక్కలను పెంచాలి

**- కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య ఇబ్రహీంపట్నం**



మన మహోత్సవం కొరకు చాలా రక రకాల మొక్కలను ఎక్కువగా పెంచాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వన మహోత్సవం ఏర్పాట్లకై మొక్కలను నాటేందుకు పెంచుతున్న నర్సరీని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. అందులో పండ్ల తోటలు జామ సీతాఫలం అల్ల నేరేడు దానిమ్మ సపోటా నిమ్మ మునుగ చాలా రకాల మొక్కలను పెంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ నర్సరీలో దాదాపు 47 లక్షల మొక్కలకు పైగా పెంచుతున్నామని తెలిపారు. వన మహోత్సవం కొరకు ఈ నర్సరీ నుండి దాదాపు 35 లక్షల మొక్కలను ఇస్తున్నమని తెలిపారు. అధికారులకు వన మహోత్సవం ఏర్పాట్లపై సిద్ధం చేసుకోవాలి గుంతలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. కలెక్టర్ వెంట పిడిఆర్ డిఏ రఘువరన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎమ్మార్వో ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య ధర్మపురి**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలో యోగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఏసీ ఫంక్షన్ హాల్ లో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ వారి ఆధ్వర్యంలో హాజరైన వారికి గుండె స్కానింగ్, టుడి ఈకో, బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

## ట్రాన్స్ఫార్మర్ ఆయిల్, కాపర్ వైర్ దొంగల అరెస్ట్..

**- వివరాల వెల్లడించిన ఎస్సై కిరణ్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి**



ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ వైర్, ఆయిల్‌ను దొంగిలిస్తున్న దొంగలను మెట్‌పల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్సై పబ్బా. కిరణ్ కుమార్ శనివారం వివరాలను వెల్లడించారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిర్మల్ జిల్లాకు చెందిన మోతే సాయి (22) పట్టణంలోని అయ్యప్ప దేవాలయం రోడ్‌కు చెందిన పల్లపు మల్లేశం (32)లు ఆర్థిక ఇబ్బందులతో డబ్బులు సులభంగా సంపాదించాలని ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నారని. ఇటీవల పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్ల నుండి ఆయిల్, కాపర్ వైర్ దొంగతం చేయగా వచ్చిన పిర్యాదు మేరకు పగడ్బందీగా తనిఖీలు నిర్వహించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో చేదించేందుకు కృషి చేసిన సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, కానిస్టేబుల్‌లు విశాల, ప్రణయ్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ రాములులు అభినందించారు.

## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం తనిఖీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ప్రసాద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి ప్రభుత్వ విప్ ఆది శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న ప్రసాదం అందజేసి కండువాతో సన్మానించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంపై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక పంచముఖిహనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీ పదవి ప్రమాణస్వీకారమహోత్సవ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ వైద్య కిషన్ రావు తో పాటు పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ గారి సమక్షంలో శనివారం ప్రమాణ స్వీకారం చేయించారు. పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా వైద్య కిషన్ రావు. డైరెక్టర్లుగా. కొత్త భీమరాజ్. దాసోజు శ్రీనివాస్ రెడ్డి గంగమని. గజవాడ శంకరయ్య .గార్లతో ప్రమాణ స్వీకారం



చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనది. మరియు మహిమలు గలదని అన్నారు. నాకు ఆలయఅభివృద్ధి చేసేఅవకాశంకల్పించిన స్వామి వారుఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ అవకాశం మీకు దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈపదవులువచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరికలు కోరుకున్న వారికి కోరికలునెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘం నాయకులు ఐరన్ సందీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ ఇతర కాంగ్రెస్ ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా ను పురస్కరించుకుని పలువురినీ సన్మానించిన యోగ గురుజి నాగరాజు గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

అంతర్జాతీయ యోగా అంటే ఇన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక బాల ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన యోగ కు వచ్చిన ప్రముఖులను యోగా గురించి నాగరాజ్ గౌడ్ తో యోగ సభ్యులు ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ రవీంద్ర మోహన్ కు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ను యోగ గురించి నాగరాజుగౌడ్ తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ రవీంద్ర మోహన్,లు మాట్లాడారు వారు మాట్లాడుతూ పలువురు అధికారులను శాలువాలతో సన్మానించి ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు యోగ తో అనా



అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు అని తెలిపారు మన ప్రాచీన యోగాకు ఇతర దేశాలలో చాలా విలువ ఉన్నదని వారు అన్నారు యోగాతో అనేక లాభాలు ఉన్నాయని ఆ లాభాలను ప్రతి ఒక్కరు యోగాతో ఆస్వాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతరం క్రమం తప్పకుండా వచ్చే యోగా సభ్యులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ మరియు రవీందర్ డాక్టర్ రవీంద్ర మోహన్ చేతుల మీదుగా బహుమతు లను అందజేశారు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాటు చేస్తున్నామని పిలవగానే వచ్చినందుకు చాలా సంతోషకరం గా ఉందని యోగా గురించి నాగరాజు గౌడ్ మరియు యోగ సభ్యులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మారుతి రావు గుప్తా, విశ్రాంత ఉపాధ్యాయుడు నర్సింగ్ రావు, అడ్వకేట్ నామ శ్రీకాంత్,అగ్నిమాపక అధికారి వినోద్ కుమార్,యోగ సభ్యులు, రవీందర్, మూడ దుర్గయ్య, మూడ విట్టల్, జై సింగ్, ఘోష్కే బాల కిషన్, తో పాటు యోగ మహిళ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు .

## మానకొండూరుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

**-కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్**

**సూర్య కరీంనగర్**



మనకొండూరు నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మానకొండూరు నియోజకవర్గానికి తీసుకు రావడానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి నియోజకవర్గ ప్రజలు, నాయకుల తరుపున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ప్రభుత్వం యువత ఆధునిక నైపుణ్య శిక్షణ అందించనుంది, తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశాలు పెరుగుతాయని ఆనందం వ్యక్తం చేశారు.

## చింతకుంట ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో నేతాజీ స్కౌటు ట్రూప్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులందరితో యోగా చేయించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ యోగా వలన విద్యార్థులలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం జరుగుతుందని...ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి తగ్గుతుందని.. తద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి,ఏకాగ్రత పెరిగి పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించి విద్యలో చక్కగా రాణిస్తారని...విద్యార్థులంతా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ధ్యానం, యోగాసనాలు వేయాలని" సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆండాలు,కవిత,రజిత, సదయ్య,వినోద్,లక్ష్మీ రాజ్యం,శ్రీనివాస్,ఇషాక్,కుమార్,అనిల్,శ్రీహర్ష,రవీందర్,సంతోష్,మహేందర్ రావు,చంద్రశేఖర్,స్వర్ణలత,ప్రతిభా రాణి,అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య చొప్పదండి**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి పట్ట ణంలో ఆధ్యాత్మిక,సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వివేకానంద విగ్రహం నుండి ర్యాలీగా మొదలై అయ్యప్ప గుడి వరకు నిర్వహించారు. తిరిగి చొప్పదండి జడ్పీ. హెచ్. ఎస్ స్కూల్ గ్రౌండ్ వరకు నిర్వహించిన అనంతరం గ్రౌండ్ లో పట్టణ ప్రజలు అందరు కలిసి యోగా ఆసనాలు వేసి, యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**సూర్య, వీణవంక**

కమలాపూర్ మండలం గుండెడు క్వారీ ఘటనలో శుక్రవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేయడంతో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీణవంక మండలంలోని మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, మర్రి స్వామి, సుధాకర్, సంపత్ రెడ్డి తో పాటు తదితరులను వీణవంక ఎస్ఐ ఎ. తిరుపతి శనివారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా తరగతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అందరికీ ఆరోగ్యం అందుకు యోగా ఎంతో ప్రభావితం చేస్తుంది అందులో యోగా దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల కన్నాపూర్ తండా లింగంపేట్ మండల విద్యార్థులకు యోగ మరియు మెడిటేషన్ చేయిస్తున్న పాఠశాల హెడ్ మాస్టర్ దువ్వల హరిప్రసాద్ మరియు స్కూల్ అసిస్టెంట్ గీతాంజలి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## వికాస తరంగణి ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



వికాస తరంగణి ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో వికాస్ తరంగణి, ప్రజ్ఞా వికాస్ అనుబంధ సంఘాల బాధ్యులు మరియు పాఠశాలల కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. యోగ మాస్టర్ భాస్కర్ యోగాసనలు చెపించిన విధం అందరికి ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,జోనల్ అధ్యక్షులు గౌతమ్ రావు,సెక్రటరీ యాద కిషన్,కోశాధికారి సిరికొండ వెంకటేశం,రవీందర్ రావు,ప్రభాకర్ రావు,కర్ణాకర్ రావు,జగన్నత రావు,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్వర్ రావు,వంశిధర్ రావు,ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్,CVM చాట్ల శ్రీధర్,శాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్,SR జోనల్ ఇంచార్జి తిరుపతి,శ్రీనివాస్ గౌడ్,నగర సెక్రటరీ శ్రీకాంత్, గిరిబాబు, రాజయ్య, చంద్రమోహన్,రాజేందర్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

**సూర్య కరీంనగర్**



పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం కొరకు పలువురు సీఎం సహాయ నిధిని ఆశ్రయించగా వారికి పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ సహకారంతో అర్జీ చేయగా. సీఎం రేవంత్ రెడ్డి నుండి మంజూరుకాగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామములోని ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అదే గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి సంధ్యా రాణి, ప్రధానోపాధ్యాయురాలు నివేదిత, యోగా ఇన్స్పెక్టర్ శ్రీలత, యోగా మాస్టర్ దేవునూరి శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి, బిజెపి నేత తిప్పని సమ్మయ్య, గీత కార్మిక నేత తిప్పని సదయ్య, రాజేష్, అంగన్ వాడి టీచర్స్, ఆశా వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారత్ ఇచ్చిన విలువైన కానుక యోగా

### -జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే -యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనం సొంతం

### -జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.

**సూర్య రాజన్న సిరిసిల్ల**




ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని ,యోగాతో మానసిక,శారీరక ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు.11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పరేడ్ గ్రౌండ్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు,సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవాలందించగలని తెలిపారు.భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు.అన్ని దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగాను వినియోగంలోకి తీసుకొచ్చాయనీ వెల్లడించారు.ఎప్పుడైనా, ఎక్కడైనా,ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా, ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని, మానసిక సమతుల్యత అందించే ఏకైక మార్గం యోగ అని పేర్కొన్నారు.యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే అనారోగ్యం పాలుకాకుండా ఒత్తిడి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు.అనంతరం యోగ గురువును, వారి శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొంతుపల్లిలో కాపర్ వైర్ చోరి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ శివారులో గల ట్రాన్స్ ఫార్మర్ పగలగొట్టి శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాపర్ వైర్ చోరికి గురైనట్లు అదే గ్రామానికి చెందిన కత్రపెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి శనివారం తెలిపారు.

## దీర్ఘకాలిక సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుంది

**సూర్య కరీంనగర్**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ ఆర్టీసీ జోనల్ హాస్పిటల్ లో షుగర్ బిపి కొలెస్ట్రాల్ అధికబరువు ఒత్తిడి వంటి దీర్ఘకాలిక సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందని..ఆధునిక వైద్య విధానాలతో పాటు యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని డాక్టర్ ఎవి గిరిసింహారావు తెలిపారు.. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యులు డా వసుధ.డా శివ వైద్య సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు–

## తైక్వాండో విద్యార్థికి అడష్ట స్కూల్ ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి పట్టణానికి చెందిన బూసారపు వెంకటేష్ అనే విద్యార్థి జాతీయ స్థాయి తైక్వాండో కరాటే పోటీలకు ఎంపికయ్యాడు.ఈ పోటీలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరగనుండగా అడష్ట ప్లే అండ్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా అడష్ట స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ముద్దం నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ప్రోత్సహకం అందచేశామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ సంతోష్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి విద్యార్థులకు యోగా గొప్పతనాన్ని వివరించడం జరిగింది. విద్యార్థులతో ఆసనాలను వేయించి, వాటి యొక్క ప్రాముఖ్యతను, నిజ జీవితంలో వాటిని ఎలా అలవాటు చేసుకోవాలి అనే అంశాలను వివరించారు. నేటి ఆధునిక కాలంలో ఉరుకులు, పరుగుల జీవితంలో విద్యార్థులు అనేక రకాల ఒత్తిడి లకు గురౌతున్నారు. కనుక వాటన్నింటినీ తగ్గించుకోవడానికి యోగాను నిజజీవితంలో అలవాటు చేసుకోవడం ఎంతో అవసరమని సంతోష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీలత, సుజాత , హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ అధ్యాపకులు ప్రమోద్ కుమార్ , వరప్రసాద్, మల్లికా ర్జున్ , వాసవి , రామ్ చందర్ , జమున,జోష్న, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కార్యవర్గం మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత సిద్ధాంతకర్త 1969 నుండితెలంగాణ దారిదీపం జయశంకర్ సార్ అని వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణను ఎట్లా దోపిడీ చేస్తున్నరో ఆయన చెప్పని వేదిక లేదు. రత్నగర్భ.. సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించిన మహా రుషి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయం. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన కల సాకారమవుతున్న తరుణంలోనే ఈ లోకాన్ని వీడి వెళ్లడం విషాదకరం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్, ఉపాధ్యక్షులు పడాల నరేష్, పొనగంటి రంజిత్, బాసోజు గోవర్ధన్, గాజోజు సంతోష్ కుమార్, సహా కార్యదర్శి శివ నూరి రాకేష్, యూత్ కన్వీనర్ కోరుగంటి సాయి కృష్ణ, కొత్తపెల్లి రఘు, బాగోజు వెంకటేష్, గుగ్గిళ్ళ రాజేష్, సంకోజు లక్ష్మీనారాయణ, కంచర్ల రాజేష్, అక్క పెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ నిర్మాణంకు స్థల పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె చందనాపూర్ ప్రాంతంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకై స్థల సేకరణ కు శనివారం పరిశీలన జరిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిపాదనల మేరకు ఈ ప్రాంతంలో ఒక సబ్ స్టేషన్ నిర్మించాలని ఆయన సీ,ఎండీని ఆదేశించారు. ఈ క్రమంలో ప్రభుత్వ స్థల పరిశీలన జరిపారు. త్వరలో సర్వే చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం రవిశంకర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తోడేటి శ్రీను, ఏలువాక ఓదెలు, చింతల చంద్రయ్య, మల్లె పెల్లి స్వామి, గడ్డం సారయ్య, భైరవేణి రాములు, విద్యుత్ జే.ఎల్.ఎం రాజేందర్. అసిస్టెంట్ లైన్మెన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## యోగా డాక్టరేట్‌కు ఘన సన్మానం

**సూర్య ఎలిగేడు**



అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాలో డాక్టరేట్ పొందిన ఎలిగేడు మండల తాజాపూర్వ వైస్ ఎంపీపీ హైకోర్టు న్యాయవాదిని శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గ్రామస్తులు శాలువా తో సత్కారించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ జడ్.పి.హెచ్.ఎస్ చైర్మన్ అడ్డగుంట తిరుపతి గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు మామిడాల రమేష్, తాటి పెల్లి సతీష్ బాబు, కెక్కర్ల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మనిషి శక్తివంతం

**సూర్య మెట్‌పల్లి:-**



యోగ సాధన ద్వారా మనిషి శక్తివంతుడై మానసిక ఉత్తేజం, ఏకాగ్రత పొందుతాడని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి పెరంబుదూరి లింబగిరి స్వామి అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మెట్‌పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగ డే ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఋషులు, పూర్వీకులు అందించిన గొప్ప దివ్య ఔషధం యోగని, నిత్య యోగా సాధన తో ప్రశాంతత జీవనం లభిస్తుందని దైనందిన జీవనంలో యోగా ఒక భాగం కావాలని అన్నారు. అనంతరం యోగాచార్యులు చిట్యాల బాలయ్య, హన్మండ్లు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ మామిడాల శివ కళ్యాణ్, తోపారపు నాగయ్య, గుంటుక గంగాధర్,బెజ్జారపు మురళి,అంబల్ల జగన్,ఆల్ రౌండర్ గంగాధర్,మహేష్ చారి, గోపి, చిట్యాల శ్రవణ్, పలువురు పట్టణ యువకులు, విద్యార్థులు, వ్యాపారులు, పాల్గొన్నారు.

## కృష్ణ రావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు..

**సూర్య మెట్‌పల్లి**



రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు జన్మదినం సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మర్పల్లి పాటి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు పొల్కం శివ, విజయ్ పటేల్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు పొన్నాల ఎల్లెస్, బొడ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ప్రపంచానికి అందించిన గొప్ప వరం “యోగ”

**సూర్య జగిత్యాల అర్బన్**




భారతదేశం ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగ అని ప్రముఖ వైద్యులు, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను వాల్మీకి ఆవాసం సేవా భారతీయ ఆధ్వర్యంలో స్థానిక గీత విద్యాలయం మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 180 దేశాలలో యోగ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఒత్తిడి దూరమై మనిషి ఆరోగ్యకరంగా జీవించగలుగుతారని తెలిపారు. యోగ సాధనలో శ్వాసను నియంత్రించడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజుకు పెరుగుతుందని దీనికి యోగ ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన గొప్ప ఆరోగ్య కరదీపిక యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను భాగస్వామి గా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు డాక్టర్ గుండేటి ధనుంజయ, గడ్డం పూర్ణిమ, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, తుంగూరి సురేష్ మల్లేశం, బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నాయకులు దివాకర్, రాగిళ్ల సత్యనారాయణ, శంకర్,గాధాసు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణాకు అంతరాయం లేకుండా చూడాలి

### -బొగ్గు ఉత్పత్తి , రవాణా పై సమీక్ష

### -డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



బొగ్గు రవాణాకు అంతరాయం లేకుండా చూడాలని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అన్నారు. ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 ప్రాజెక్ట్ ని డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ శనివారం ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి సందర్శించారు. వారు ముందుగా ఓసీపీ–3 ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో అధికారులతో సమావేశమై సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలు పరిశీలించి రవాణా, బొగ్గు నిల్వలు, యంత్రాల పనితీరు, బంకర్ సామర్థ్యం తదితర విషయాలను అధికారులతో చర్చించి, కొత్త బంకర్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి రవాణాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలు పరిశీలించారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ప్రాజెక్ట్ మేనేజర్ భరత్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, సర్వే అధికారి జె.వినోద్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఓసిపిఎల్ సీనియర్ ఇంజనీర్‌పై జూనియర్ ఇంజనీర్ దాడి..!

**-తీవ్ర రక్త గాయంతో ప్రభుత్వాసుపత్రిలో చేరిన రవిరంజన్ కుమార్-ఈ ఘటనపై భయాందోళనలో ప్రజలు**

**సూర్య-గోదావరిఖని:**



ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసిపిఎల్) కు సంబంధించి రామగుండం గ్యాస్ పైప్ లైన్ విభాగంలో సీనియర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రవి రంజన్ కుమార్ పై శుక్రవారం సాయంత్రం రామగుండం సమీపంలోని కుందన పల్లిలోని ఒక పెట్రోల్ బంకు వద్ద అదే కంపెనీకి చెందిన జూనియర్ ఇంజనీర్ శివసింగ్ ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. వివరాల్లోకి వెళ్తే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించి సౌత్ ఈస్టర్న్ రీజియన్ పైప్‌లైన్స్-సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ రామగుండం ఏరియా ఎమర్జెన్సీ ఆఫీస్, లోకల్ కస్టమర్ కేర్ లో రవి రంజన్ కుమార్, శివ సింగ్ ఇద్దరు ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. అయితే ఈనెల 18న మాజీ ప్రాజెక్టు మేనేజర్ చంద్రభూషణ్ కంటి సమస్య నిమిత్తం హైదరాబాద్ కు చంద్రభూషన్ ను తీసుకొని రవిరంజన్ కుమార్, ఆఫీస్ ఇంచార్జ్ సాయి పవన్, డ్రైవర్ సతీష్ నలుగురు కలిసి వెళ్లినట్లు సమాచారం. అయితే ఇట్టి విషయాన్ని సదరు వ్యక్తులు హెడ్ ఆఫీస్ కు రిపోర్ట్ చేయకుండానే వెళ్లడం, ఈ విషయాన్ని శివసింగ్ వారి పై అధికారులకు చెప్పడం జరిగింది. హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన ఈ నలుగురు ఈనెల 19న సాయంత్రం శివసింగ్ ఇంటికి వెళ్లి అతన్ని ఆఫీసుకు బలవంతంగా పిలిపించి హెడ్ ఆఫీస్ కు కంప్లైంట్ చేయడంపై పంచాయతీ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో శివసింగ్ పై ఒక వ్యక్తి దాడి చేశాడా, లేక దాడికి చేసేందుకు ప్రయత్నించాడా అనే విషయం వెలుగు చూడాల్సి ఉంది. కానీ మొత్తానికి శివసింగ్ పై దాడి చేసినట్లు వారి ఆఫీసులో అనుకోవడం కనిపించింది. అయితే ఇదే విషయంపై శుక్రవారం శివసింగ్ కరీంనగర్ లోని హెడ్ ఆఫీస్ కు వెళ్లి పై అధికారికి తెలియజేసిరామగుండంకు వస్తున్న సమయంలో రవిరంజన్ కుమార్ కుందనపల్లి లోని ఓ పెట్రోల్ బంకు వద్ద సి.ఎన్.జి గ్యాస్ స్టేషన్ ను తనిఖీ చేస్తున్నాడు. తాను చేయాల్సిన విధులను రవిరంజన్ చేయడం, ఇప్పటికే తనపై దాడి చేయడమే కాకుండా బెదిరింపులకు గురి చేయడం తో తీవ్ర అసహనానికి, కోపానికి, ఆవేదనకు గురైన శివసింగ్ అక్కడే ఉన్న టైర్ పంచర్ షాప్ లోని ఒక ఇనుప రాడ్డుతో రవిరంజాన్ కుమార్ పై దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా వైద్యులు చికిత్స అందించి ఇంటికి పంపించారు. అసలు విషయానికి వస్తే గ్యాస్ పైప్ లైన్ కు సంబంధించిన విధులు నిర్వహించే ముఖ్యమైన అధికారులు ఇద్దరు సి.ఎన్.జి స్టేషన్ లో దాడులు చేసుకోవడం అత్యంత ప్రమాదకరం. గ్యాస్ పైప్ లైన్ ద్వారా కారానిది ఏదైనా జరిగితే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## డిప్యూటీ తాహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో గర్రెపల్లి శంకర్‌కు వినతి అందించారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిన విధంగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, భూభారతి పేరుతో రైతులను కార్యాలయ చుట్టూ తిప్పుకొని అధికారులు పనిచేయక ఆర్డీవో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. పట్టకు ఉన్న భూమి మోకాకు లేక మోక మీద ఉన్న భూమి పట్టకు లేక చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, వారసత్వ భూమిని కూడా పట్ట చేయడం లేదని ఆరోపించారు. భూములకు సర్వే మ్యాప్ చేయలేదు ధరణి రికార్డు భూభారతిలో ఉందా భూ సమస్యలపై గతంలో ఇచ్చిన దరఖాస్తులు చెల్లుతాయా భూభారతిపై గ్రామాలలో అవగాహన సదస్సులు తూతూ మంత్రంగా నిర్వహించి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. భూ సమస్యలపై తాహసిల్దార్ కార్యాలయం వెళ్తే అధికారులు స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి సమస్యలపై స్పందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువెరు సంపత్ కుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చీర్లంచ తిరుపతి ,గరుడ కిషన్, పురెల్ల దిలీప్, దాసరి కృష్ణ, కొమ్ము రాజేందర్, ఎలగందుల సంతోష్, నామని రవీందర్, కారుపాకల శంకర్ , అన్వేష్ కుమార్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చందనాపూర్‌లో అక్షరాభ్యాసం చేసిన ఎంఈఓ కొమురయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం రామగిరి మండల ఎంఈఓ ఎనగందుల కొమురయ్య నిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతుందని అన్నారు. పలు సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఏ.ఏ.పీ.సీ చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు మాణిక్యమ్మ, పద్మ, మైథిలి, సీఆర్పీ హకీమ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీలకంట చెరువుకట్టపై ముళ్ళ పొదలు.

**- ఇబ్బందులు పడుతున్న రైతులు.**
**- స్వంత ఖర్చులతో తొలగించిన సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



మండల కేంద్రంలోని నీలకంఠ చెరువు కట్టపై విపరీతంగా తుమ్మలు, పిచ్చి మొక్కలు దారికి అడ్డంగా ఏపుగా పెరిగి రైతుల రాకపోకులకు దారి లేకుండా ఇబ్బంది ఏర్పడింది. ఈ విషయం పై నీలకంఠ చెరువు ఆయకట్ట రైతులు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడు కు చెరువు కట్టపై ఏపుగా పెరిగిన తుమ్మలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ రైతులతో కలిసి చెరువుకట్టపై పెరిగిన తుమ్మలను, పిచ్చి మొక్కలను పరిశీలించారు. ఉపాధి హామీ పనులతో గాని, ఎలాంటి ప్రభుత్వ నిధులతో గాని ఈ తుమ్మల తొలగించడానికి వీలు లేకపోవడంతో సారయ్య గౌడ్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో తన స్వంత ఖర్చులతో ఎక్స్ వేటర్ ద్వారా చెరువు కట్టపై తుమ్మలను తొలగించారు. చెరువు కట్టపై తుమ్మలు, పిచ్చి మొక్కలను తొలగించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు నీలకంట చెరువు ఆయకట్టు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని అప్పన్నపేట పాఠ శాలలో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు . ఈ సందర్భంగా పాఠ శాలల్లోని విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొని భారతదేశం యొక్క సాంస్కృతిక వారసత్వమైన యోగ యొక్క చరిత్రను గూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శారీరకంగా మానసికంగా , శారీరకంగా ఆరోగ్య సమస్యలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామేశ్వర్, విజయ రాణి, శ్రీదేవి కనకయ్య, సంతోషిని, వాసంతి , .శ్రీనివాస్ , శ్రీనివాస్ జ్యోతి,భాస్కర్ మంజుల, వేల్పుల సురేందర్ , రవీందర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు అన్నారు. శనివారం జయశంకర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా మండల పరిషత్ ఆవరణలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ కె దక్కుతుందన్నారు. ఆయన ఆశయం సాధనను తెలంగాణ రాష్ట్ర పౌరులు ప్రతి ఒక్కరు పాటించాలని వారు కోరారు. ఈ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆడెపు రాజు, బైరం రమేష్, కదురు సతీష్, పుప్పాల నాగార్జున రావు, జెట్టి దేవన్న, గోనే శ్యామ్, మాదాసి చందు,మాజీ మండల రైతు సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం. బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి,సీనియర్ నాయకులు బొమ్మ శ్రీనివాస్,జక్కెన బోయిన కనకయ్య, బర్ల తిరుపతి, ఉయ్యాల ఓదెలు. పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారదులు జర్నలిస్టులు.

- జర్నలిస్ట్ శివప్రసాద్‌ను సన్మానించిన మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు వారధులుగా పనిచేస్తారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన టి యు డబ్ల్యూ జె ఐ జేయు జిల్లా కమిటీ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల సూర్య దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు బాల శివప్రసాద్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పలువురు నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరితపిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. బాల శివప్రసాద్ సూర్య దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆడెపు రాజు, బైరం రమేష్, కదురు సతీష్, పుప్పాల నాగార్జున రావు, జెట్టి దేవన్న, గోనే శ్యామ్, మాదాసి చందు,మాజీ మండల రైతు సమితి అధ్యక్షుడు నిదానపురం దేవయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం. బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు నూనెటి కుమార్ యాదవ్, బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి,సీనియర్ నాయకులు బొమ్మ శ్రీనివాస్,జక్కెన బోయిన కనకయ్య, బర్ల తిరుపతి, ఉయ్యాల ఓదెలు. తదితరులు పాల్గొన్నారు.

## తుది శ్వాస వరకు పోరాటం చేసిన యోధుడు జయశంకర్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలం గాణ కోసం తొలి దశ నుండి మలి దశ తమ తుది శ్వాస వరకు తెలంగాణ కోసం పోరాడిన యోధుడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ లు అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్‌మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, నాయకులు తాండ్ర సురేష్, గీస రాజయ్య. మోటం రాజశేఖర్,గోవర్ధన్,రాకేష్‌శ్రీధర్,నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తమ కుమారునికి న్యాయం చేయాలని ధర్నా చేసిన తల్లిదండ్రులు

**సూర్య, మంథని**



మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీలో నివసిస్తున్న హెూంగార్డు దేవేందర్ కుమారుడు రాజ్ కుమార్ ను మంథని పోలీసులు కొట్టిన దెబ్బలకు తీవ్రంగా గాయపడి, మనస్థాపంతో ఆత్మహత్య చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తమ కొడుకుని రక్షించి మా కడుపుకోత తీర్చాలని రాజ్ కుమార్ ను అంబులెన్స్ లో ఉంచి బాధితుడి తల్లిదండ్రులు మంథని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున ధర్నాకు దిగారు.బాధితుడి తండ్రి దేవేందర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో పనిచేసే నా కుమారునికి సరైన న్యాయం జరగలేదని,సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని పోలీస్ డిపార్ట్మెంట్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.గత ఖరీఫ్ పంట కొనుగోలు సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గొడవలకు పాల్పడుతున్నారంటూ కొంతమంది ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అకారణంగా తన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రంగా కొట్టి గాయపరచడంతో, తమ కుమారుడు విగత జీవుడై శరీరంలో ఎటువంటి చలనం లేక మంచానికే పరిమితమై, అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతను ఆరోపించాడు.ఈ సంఘటనపై మంథని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేసును సాగదీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.తమ కుమారుడు ఈ స్థితికి రావడానికి కారణం మంథని పోలీసులు లేనని, ఆగ్రహం వ్యక్తం చేశాడు.మంథని పోలీసులు సామాన్య ప్రజానీకానికి పోలీస్ స్టేషన్లో సరైన న్యాయం చేయట్లేదని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసిన పరిస్థితి. కొద్దిరోజుల క్రితం అత్తగారి వేధింపులు తట్టుకోలేక ఒక మహిళ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోవడంతో ఆ సంఘటన మరువకముందే మళ్లీ ఇప్పుడు ఈ సంఘటన జరిగింది.మంథని సీఐ రాజు గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చ జెప్పే ప్రయత్నం చేసి బాధ్యులపై చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు.

# శరీరాన్ని, మనస్సును ఏకం చేసేదే యోగా

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



శరీరాన్ని, మనస్సును ఏకం చేసేదే యోగా అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం నందు నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమాన్ని రామగుం డం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జి.ఎం. కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులతో యోగా శిక్షకులు బొంకూరి మోహన్, సూదుల మల్లేశ్వరి యోగాభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొంది చడమే కాకుండా, ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రపంచ మానవాళి ఆరోగ్యం కోసం భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషితో ఐక్యరాజ్య సమితిలో ఆమోదింపబడి నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచ దేశాలు యోగా విశిష్టతను గురించి అవగాహన కల్పిస్తూ, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నాయన్నారు. ఉద్యోగులందరూ యోగా చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఫైనాన్స్ ఎజీఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పొరుగు సేవల సిబ్బంది పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు పరిహారం కొరకు దరఖాస్తు గడువు పొడగింపు

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

జూన్ 30 వరకు అసంఘటిత కార్మికులు పరిహారం కొరకు దరఖాస్తు గడువు పొడగించడం జరిగిందని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత తెలిపారు.అసంఘటిత రంగాలలో పనిచేస్తూ ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయిన, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ పరిహారం అందిస్తుందని అన్నారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద 26-8-2021 నుంచి 31-3-2022 మధ్య ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయిన లేక శాశ్వతంగా వైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికుల నామినీలకు / కార్మికులకు పరిహారం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మరణించిన కార్మికుల నామినీలకు రెండు లక్షల రూపాయలు, శాశ్వత అంగవైకల్యం పొందిన కార్మికులకు లక్ష రూపాయలు పరిహారం అందిస్తుందని, పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన అసంఘటిత రంగ కార్మికులు తమ దరఖాస్తులతో పాటు మరణ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు ఈ శ్రమ్ కార్డు, ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, పోస్ట్ మార్టం రిపోర్ట్, నామినీ బ్యాంక్ అకౌంట్ ఖాతా వివరాలు జత చేసి సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో జూన్ 30 సాయంత్రం ఐదు గంటల లోగా అందించాలని సహాయ కార్మిక అధికారి పేర్కొన్నారు.

# జిల్లా ఆస్పత్రిలో క్యాంటీన్ ప్రారంభం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభిం చినట్లు అదనపు డీఆర్డీఓ రవీందర్ తెలిపారు.శనివారం అదనపు డీఆర్డీఓ రవీందర్ జిల్లా ఆస్పత్రిలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు. అనంతరం రోగులకు అదనపు డి ఆర్ డి ఓ అల్పాహారం, లంచ్ అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు

**- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు**

**సూర్య, ధర్మపురి**



హైదరాబాదులోని సచివాలయంలో ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రోడ్డు రవాణా శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు అంతకుముందు లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్, మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ లోని గౌలిదొడ్డి రెసిడెన్సీలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## యోగా ద్వారా శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చు

**-డిసిపి కరుణాకర్**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకో వచ్చునీ డిసిపి కరుణాకర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జ్యోతి ప్రజలను చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనీ, యోగా ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చునీ, పిల్లల నుండి పెద్దల వరకు యోగా చేయ్యవచ్చునీ, యోగ చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చునీ అన్నారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. అనంతరం యోగ సేవలు అందించిన ఉద్యోగులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాల్, రామచంద్ర మిషన్ ప్రతినిధి అంజనా దేవి, పతంజలి యోగ నుండి మమత , జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ అరుణ, వైద్య అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు రామచంద్ర మిషన్ యోగ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు లేకుండా విధులు నిర్వహించాలి

**-కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత**

**-ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నూతన ఉద్యోగులు గైర్హాజరు లేకుండా విధులు నిర్వహించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 జీఎం కార్యాలయం నందు కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన / మెడికల్ ఇన్వాలిడేషన్ అయినటువంటి 16 మంది మాజీ ఉద్యోగుల వారసులకు ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాల అందుకున్న వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో, భూగర్భ గనుల్లో అన్ని రకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని, వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) పి.అరవింద్ రావ్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దు

**-మంథని తహసిల్దార్ కు వినతి**

**సూర్య, మంథని**



మంథని రెవెన్యూ శివారులోని రెడ్డి చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని మంథని తహసిల్దార్ కు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మట్టి మాఫియా రాజ్యమేలుతుందని ఇటుక బట్టి యజమానులు, మట్టి మాఫియా కుమ్మక్కై సహజ వనరులైన నల్ల మట్టిని దోచుకెళుతున్నారని విమర్శించారు.చెరువులో మట్టి తీయాలంటే రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఇచ్చిన నివేదికల ఆధారంగా అధికారులు అనుమతులు ఇవ్వాలని ఆ తర్వాతనే మట్టిని తీయాలని ఉన్నతాధికారులు, ఏకపక్షంగా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రెడ్డి చెరువులో మట్టి వ్యాపారులు విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారని, చెరువు శిఖం భూమిని కూడా వదలటం లేదని అన్నారు. ఇప్పటికే రెడ్డి చెరువు మట్టి తవ్వకాలకు రెండుసార్లు అనుమతులు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వానికి అతి తక్కువ సీనరేజ్ చార్జీలు చెల్లించి కోట్లాది రూపాయలను దండు కుంటున్నారని అన్నారు. మట్టి లారీలు రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా ఓవర్ లోడ్ తో నడపడం వల్ల రహదారులు దెబ్బ తింటున్నావని అన్నారు. అధికారులు ప్రభుత్వ చెరువుల సంరక్షణ మరియు ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా లేదా ఇటుక బట్టి యజమానులు మట్టి మాఫియా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా అని ప్రశ్నించారు.భావితరాల కోసం రెడ్డి చెరువు సంరక్షణను దృష్టిలో పెట్టుకొని అధికారులు మళ్లీ మూడవసారి మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని కోరారు.

# వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీఆర్ఏ కు తక్షణ సాయం కింద రెవెన్యూ ఉద్యోగులు ఆర్థిక సాయం అందించారు. = ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయం లో విలేజ్ రెవిన్యూ ఉద్యోగిగా పనిచేస్తున్న బాధ పెద్ద రాములు తహసీల్దార్ కార్యాలయం కు విధులు నిర్వహించడానికి వెళ్తున్న క్రమంలో వేరే ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ మేరకు తక్షణ వైద్య ఖర్చుల కింద 20 వేల రూపాయలు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రవణ్ అందజేశారు. ఆయన వెంట వి ఆర్ ఏ మంగూరపు అశోక్, మున్నూరు కాపు సంఘ నాయకులు నంది కిషన్, బాధ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి జీవితంలో యోగా ఒక భాగం కావాలి

## - ఒత్తిళ్లకు యోగాతో ఉపశమనం - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**సూర్య-గోదావరిఖని**

యోగా అనేది మనిషి శరీరం, ఆత్మ రెండింటి పై పని చేస్తుంది, ప్రశాంతతను పెంపొందించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది, అలాంటి యోగాను ప్రతి ఒక్కరూ వారి జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కోరారు. ఈ మేరకు శనివారం ఇక్కడి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడున్న సిబ్బంది అందరూ చాలా ఫిట్నెస్‌గా ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఫిట్నెస్‌గా ఉండేందుకు యోగ ఒక మంచి సాధనమని చెప్పుకొచ్చారు. యోగా అనేది ఒక రోజుతో కాకుండా నిత్యం



జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. మనం చేసే ప్రతి పని మన ఆధీనంలో ఉండాలని, సెల్ఫ్ కంట్రోల్ అనేది యోగా ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి మనిషి యొక్క భావోద్వేగాలు వారి కంట్రోల్ లో ఉన్నప్పుడే ఎలాంటి సమస్య ఎదురైనా సునాయాసంగా అధిగమించవచ్చు అని తెలిపారు. భారతదేశ తత్వశాస్త్రం ప్రకారం ఎదుటివారిని జయించే ముందు మనలోని సమస్యలను, బలహీనతలను, భయాలను ముందుగా గెలవాలి అన్నారు. నిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్ తో సహా పోలీస్ అధికారులకు, సిబ్బందితో యోగా చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి చెల్పూరి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రాజేశ్వరరావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సిసి హరీష్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాల్ ఆర్గనైజేషన్ వాలంటరీ ఓం ప్రకాష్, యోగా శిక్షకురాలు రాధిక, ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక శారీరక రుగ్మతలకు గురవుతున్నారని యోగ, ధ్యానం ద్వారా వాటిని దూరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజు కనీసం 40 నిమిషాల పాటు యోగ సాధన చేయాలన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామానికి సంబంధించినది కాదని శరీరం, మనసు, ఆత్మలు ఏకం చేసే అద్భుతమైన సాధనమని వివరించారు. ప్రతి ఒక్కరి తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా టీచర్, అడ్వకేట్ బర్ల రమేష్ కార్యక్రమంలో పాల్గొన్న వారిచే ఆసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కే.స్వరూపారాణి, సీనియర్ సివిల్ జడ్జ్. బి. శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కిడి భాస్కర్, కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, లోకదలత్ మెంబర్ శ్రీధర్,న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా రెస్క్యూ సభ్యుల శిక్షణను పరిశీలించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సంస్థ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు గత రెండు వారాలుగా ఇస్తున్న ఇనిషియల్ రెస్క్యూ శిక్షణ శిబిరాన్ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పరిశీలించారు. మహిళ ఉద్యోగులకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ఆర్జీ-1,2, శ్రీరాంపూర్, భూపాలపల్లి, కొత్తగూడెం ఏరియాలలో పనిచేస్తున్న 13 మంది మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) మహిళా అధికారులు పాల్గొన్నారు. మహిళలు సంస్థలోని అన్ని విభాగాలలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈ శిక్షణ ఒక ఆరంభంగా ఉంటుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పొందుతారని అన్నారు. శిక్షణ విధి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ తిరుపతి, ట్రైనర్స్ కిషన్ రావు, సాజిద్ అలీ, వేణు, సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అకౌంట్లోకి 144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం కింద 144 కోట్ల 84 లక్షల రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. వానాకాలం 2025- 26 సంవత్సర పెట్టుబడి సాయం గాను జూన్ 20 నాటికి మొదటి ఐదు రోజులలో 1,41,776 మంది రైతులకు 130,13,36,985 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ కాగా, శనివారం 4,290 మంది రైతుల ఖాతాల్లో 14 కోట్ల 71 లక్షల 09 వేల 230 రూపాయలు జమ అయ్యాయని అన్నారు. జిల్లాలో లక్షా 46 వేల 066 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో రూపాయలు 144 కోట్ల 84 లక్షల 46 వేల 215 రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య మంథని**



తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంథని నియోజక వర్గ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథనిలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, ఎక్కేటి అనంతరెడ్డి నియోజకవర్గ కార్యదర్శి వేల్పుల గట్టయ్య లు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు కోరారు. ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు హామీలను వెంటనే అమలు చేసి, ఉద్యమకారులకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, మండల కన్వీనర్ కాసిపేట సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న, మండల ఉపాధ్యక్షుడు కండేల సమ్మయ్య జిమ్మేడ కొండయ్య,ఎండి సర్వర్లు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిని పరామర్శించి భారస నాయకుడు మనోహర్ రెడ్డి

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వనతడుపుల నాగేశ్వర వర ప్రసాద్‌ను శనివారం భారస సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి పాలై కరీంనగర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రపంచ మానవవాద దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

అంతర్జాతీయ మానవవాద దినోత్సవం వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య మాట్లాడుతూ మనిషిని మనిషిగా గౌరవించే మానవ సమాజం రావాలని అన్నారు. ఆర్థిక, మానసిక, లింగ భేదాలు లేని, కుల, మత రహిత సమాజం నిర్మాణం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొలుగూరి ప్రభాకర్, మానవ వికాస వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పేరుక సుందరయ్య, కొక్కటి స్వామి, చదిరం సారంగపాణి, రమేష్, వేల్పుల భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి పాఠాలు విన్న కలెక్టర్

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, శనివారం పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులతో కూర్చొని విద్య బోధనలను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడార్సు. పాఠ్యాంశం బోధన ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు అందించాలని అన్నారు. జిల్లా ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య బోధనలు అందించాలని, క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తర్వాత కిచెన్ వంటగది సామాగ్రి,పప్పు దినుసులు,వంట నూనె,వంటకు సంబంధించిన సరుకుల నాణ్యత పరిమాణాలతో కూరగాయలు కూడా నాణ్యతగా ఉండాలని, విద్యార్థులకు మంచి భోజనం అందించాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డిఇఓ కె.రాము, ఇబ్రహీంపట్నం మండల్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం తపించిన వ్యక్తి అని అన్నారు.తన చివరి తుది శ్వాస వరకు తెలంగాణ కోసం ఉద్యమించిన మహోన్నతమైన నేత జయశంకర్ అని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు పని చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి కుంభాల మల్లారెడ్డి,మాన్య రవి,కల్లూరి రాజు, ఎండి సత్తార్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తాడవేన శ్రీనివాస్‌ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, పన్నూరు తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, యూత్ నాయకులు సిద్ధం బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శనివారం ఓసీపీ-2 ఉపరితల గనిలోని ఎస్అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్ కంపెనీ కి చెందిన సుమారు 4 కోట్ల 91 లక్షల విలువ గల 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకం రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రత తో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రంలో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మ తులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడం లో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-2 ముందు ఉంటుందని, మున్ముందు ఇదే ఒరవడిని కొనసాగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచం ద్రరెడ్డి, యు.కుమార స్వామి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంక టరమణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మో హన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి. రామారావు, అధికారులు చంద్ర శేఖర్, శ్రీనివాస్, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బిఇఎంఎల్ అధికారి శర్మ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తాండ్రియాల పాఠశాలలో విద్యార్థులకు పూర్తి వసతులు

**- విద్యాధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చారి**

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల పాఠశాలలో పూర్తి వసతులు కలిగి ఉన్నాయని మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉరుమాళ్ళ చారి లు పేర్కొన్నారు.శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ పత్రికలో వచ్చిన వార్త అవాస్తవమని విద్యార్థులకు పూర్తి వసతులు ఉన్నాయని,మరిన్ని మెరుగైన వసతుల కోసం పనులు జరుగుతున్నాయని చెప్పారు.పాఠశాల యు పి ఎస్ నుండి హైస్కూల్ అప్ గ్రేడ్ కావడంతో గ్రామస్తుల సహకారంతో రెండు అదనపు రేకుల షెడ్డులను నిర్మించారని ఆ రేకుల గదులు శిధిలావస్థలో , ప్రమాదకరంగా లేవని స్పష్టం చేశారు.ఆనంతరం చారి మాట్లాడుతూ ఒక పత్రికలో వచ్చిన వార్త అవాస్తవమని గ్రామస్తుల సహకారంతో రెండు అదనపు రేకుల గదులు నిర్మించినట్లు తెలిపారు. ఆ రేకుల గదులతో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేదని అన్నారు.విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తాండ్రియాల పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు గదుల నిర్మాణం కోసం రూ 15లక్షలు , మరుగు దొడ్ల నిర్మానంకు రూ 8 లక్షలు,రూ 12 లక్షలతో పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## పాలిస్టర్ కార్మికులకు కూలీని పెంచివ్వాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




పాలిస్టర్ పవర్లూమ్,వార్పిన్,వైపని కార్మికుల కూలి ఒప్పందం గడువు ముగిసినందున నూతన కూలి ఒప్పందం చేయాలంటూ సిఐటి యు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్,జిల్లా అధ్యక్షులు కోడం రమణలు డిమాండ్ చేశారు.శనివారం అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ లో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్లాలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి ఆసాములకు, కార్మికులకు గత సంవత్సరం నుండి యజమానులు కూలీ తగ్గించి ఇవ్వడం వలన సరైన వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.యజమానుల సంఘానికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కూలీ పెంచి ఇవ్వకుండా కార్మికుల, ఆసాములను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు.కార్మిక సంఘాలతో చర్చలు జరిపి పాలిస్టర్ వస్త్రానికి పవర్లూమ్ కార్మికులకు ఆసాములకు,వార్పిన్,వైపని కార్మికులకు కూలి పెంచి నూతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఈనెల 25న పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘ భవనం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధులకు మందు.. యోగా'

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల, ఎంపీపీ ఎస్ ఎర్రగడ్డ తండా పాఠశాల, వీర్నపల్లి మోడల్ స్కూల్ పాఠశాలల్లో స్థానికులు, గ్రామస్థులు నిత్యం యోగా చేస్తామని తెలిపారు. యోగా శిక్షకుడు దేవా వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులకు, యువకులకు శిక్షణ ఇస్తారు. యోగా వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, నిత్యం సాధన చేస్తే అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని యోగ శిక్షకుడు దేవా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ సిబిఎస్ఈలో ఇంటర్నేషనల్ యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంట ర్నేషనల్ పాఠశాల సి బి ఎస్ ఈ లో యోగా దినోత్సవం సందర్భంగా విద్యా ర్థులందరూ యోగ మాట్స్ ఉపయోగించుకొని యోగాసనాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టువంటి యోగా కోచ్ మల్లికా విద్యార్థులతో యోగా ఆసనాలు చేయించి, యోగ యొక్క ప్రాముఖ్యత,ఆవశ్యకత వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యాన్ని మరియు జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి యోగా ఎంతో సహాయపడుతుందని కావున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యోగా చేయాలని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ భార్గవ్ , ప్రియదర్శిని , ఆధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. రైతు భరోసా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం రాచర్ల బొప్పాపూర్ లో మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ఇప్పటికే రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద ఏడెకరాల వరకు ఎకరానికి 6 వేలు చొప్పున అందించడం జరిగిందన్నారు. దేశంలో ఎ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం ప్రత్యేకంగా ప్రణాళికలను ఏర్పరిచి వారిని బాగుపరచడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు గుండాటి రామ్ రెడ్డి, బుగ్గ కృష్ణమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్ , జిల్లా కార్యదర్శి కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సూడిద రాజేందర్, చెట్టుపల్లి బాలయ్య, మిండే శ్రీనివాస్ , తిరుపతిరెడ్డి, రవీందర్, నారాయణరెడ్డి, నాయకులు మర్రి శ్రీనివాసరెడ్డి, గంట బుచ్చగౌడ్, దండు శ్రీనివాస్, పొన్నాల మల్లారెడ్డి, పద్మా రెడ్డి, దత్తాద్రి గౌడ్, భూపాల్ రెడ్డి, ముక్క శంకర్, రైతులు పాల్గొన్నారు.

## గజ్జల కాంతంపై బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

**- రాగుల రాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**




నిన్నటి రోజు గజ్జల కాంతంపై బిఆర్ ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటని ఒక దళితుని ఇంకొక దళితుడు కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు ఆరోపించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాగుల రాములు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు.దళితుల అభ్యున్నతి కోసం ఉద్యమించిన మహోన్నతమైన వ్యక్తి గజ్జలకాంతమని అలాంటి నాయకున్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు.గజ్జల కాంతం దొరలను వ్యతిరేకిస్తూ మాట్లాడిన మాటలను దళితులమైన మనము ఎందుకు విమర్శించుకోవడం అని ప్రశ్నించారు.మనది మనమే విమర్శించుకుంటే మన మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ఇంకొకసారి గజ్జలకాంతంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించలేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కంసాల మల్లేశం,గొట్టే లింబాద్రి, వీరవేని మల్లేష్ యాదవ్,వంకాయల భూమయ్య, ఎడ్ల తిరుపతి,ఎడ్ల లక్ష్మీపతి,సావనపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు యోగ సాధనమే కీలకం...

**జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొనిసిరిసిల్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్త చెరువు పార్కులో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు యోగా దినోత్సవం పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక కొత్తచెరువు బండపై వేడుకలు నిర్వహించారు. మానసిక ప్రశాంతత,శరీర ఆరోగ్య పరిరక్షణకు యోగ సాధన అత్యంత కీలకమని జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు.ప్రస్తుత జీవితంలో ప్రతిరోజు యోగా సాధనతో ప్రశాంతమైన జీవన విధానాన్ని కొనసాగించవచ్చు అన్నారు.ప్రతిరోజు యోగా సాధన చేస్తూ మన శరీరాన్ని మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చు ప్రధానమంత్రి మోడీ చొరవతో ప్రపంచానికి మరొక్కసారి మన ప్రాచీన యోగ విధానాన్ని పరిచయం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,యోగా గురువు పల్లికొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య కరీంనగర్ టౌన్**



లయన్స్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన 2025-2026 సంవత్సరంనకు గాను నూతన కార్యావర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి 320- సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోర భద్రేశం ముఖ్య అతిథిఇన్స్టలేషన్ అధికారిగా వ్యవహారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ 210 దేశాలలో విస్తరించి ఉన్నదని అవసరార్థులను గుర్తించి, వారి అవసరాలను తీర్చాలని, క్లబ్ లక్ష్యాలైన పర్యావరణ పరిరక్షణ, యూత్ ఎంపవర్మేట్, విజన్ కేర్, హంగర్ రిలీఫ్, ఉమెన్ ఎంపవర్మెంట్ మొదలగు వాటిని పేద ప్రజలకు అందించాలని సూచించి, నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షులుగా లయన్ ననువాల గిరిధర్ రావు, కార్యదర్శిగా లయన్ పాశం నర్సింహారెడ్డి, కోశాధికారిగా లయన్ డా. కుంభోజు రమేష్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా లయన్ చిలుపూరి రాములు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా లయన్ మమత వేణు, క్లబ్ డైరెక్టర్లు, సభ్యులు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ మానువాడ శంకర్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, డిస్ట్రిక్ట్ కాబినెట్ ట్రెజరర్ లయన్ గాలిపెల్లి వెంకట్, జోన్ ఛైర్పర్సన్ లయన్ శశికాంత్ వర్మ, మీల్స్ ఆన్ వీల్స్ జిల్లా కో ఆర్డినేటర్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్, లయన్ పురుషోత్తం సతీష్, లయన్ బండారి గంగాధర్, లయన్ ఆరెపల్లి సంపత్, లయన్ అలిశెట్టి శ్రీనివాస్, లయన్ ఉదారపు వెంకటస్వామి, లయన్ శ్రీరామోజు దేవేందర్, లయన్ సైండ్ల బాలయ్య, లయన్ ననువాల హరిప్రియ, లయన్ మానువాడ వనజ, లయన్ అక్కినపల్లి లక్ష్మి, లయన్ కుంబోజు సమత, లయన్ పాశం సత్య, లయన్ చిలుపూరి జ్యోతి లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలి

**-ఓసీపీ-3 ప్రాజెక్టులో 6.5 క్యూబిక్ మీటర్ల హైడ్రాలిక్ షావెల్ ప్రారంభం -ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టులో రూ.4.91 కోట్ల వ్యయంతో బిఇఎంఎల్ సంస్థ నుంచి కొనుగోలు చేసిన 6.5 క్యూబిక్ మీటర్ల హైడ్రాలిక్ షావెల్ ను షావెల్ సెక్షన్ నందు జిఎం బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. షావెల్ కు గోదావరి అని నామకరణం చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ భారీ యంత్రాలను సమకూర్చడం ద్వారా ఉన్నతాధికారులకు మన



పైన ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రాజెక్ట్ కు నూతన యంత్రాలను సమకూర్చుతున్న చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ కి, డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, అధికారుల సంఘం ప్రతినిధి జనార్ధన్, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, గని మేనేజర్ భరత్ కుమార్, కాలరీ ఇంజనీర్ జలపతి, షావల్ ఇంచార్జ్ జనార్ధన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ పర్సనల్ అధికారి సాయికృష్ణ, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్టు సెక్రటరీ మహేందర్, బిఇఎంఎల్ సంస్థ ప్రతినిధులు ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## యోగ సాధన ద్వారా మానసిక శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చు

-మంథని కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవం లో సీనియర్ సివిల్ జడ్జ్ వి. భవాని

**సూర్య, మంథని**



అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మంథని కోర్టు ప్రాంగణంలో యోగ సాధన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వి భవాని మాట్లాడుతూ,యోగ సాధన ద్వార మానసిక, శారీరకదృఢత్వం సంక్రమిస్తుందని అన్నారు ,హై కోర్టు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమ నిర్వహణ జరిగిందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో పనిచేసేవారు అధిక ఒత్తిడికి లోనవుతారని,యోగ సాదన ద్వార దీనిని అదిగ మించవచ్చని ,ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘో త్తం రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులెయోగాను పరిచ యం చేశాన్నారు,ఈ కార్యక్రమం లో ఎజిపి ఆంజనేయులు, న్యాయవాది శశిభూషణ్ కాచె,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సన్‌షైన్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**సూర్య, తాళ్ళ శ్రీరాంపూర్**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని, పెగడపల్లి లోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహాభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా యోగా నిపుణులు విద్యార్థులకు యాసనాలు, ప్రాణాయామం, ధ్యానం (మెడిటేషన్) వంటి యోగా అభ్యాసాలను ప్రాక్టికల్‌గా చూపిస్తూ, వాటి ప్రాముఖ్యతపై అవగా హన కల్పించారు. యోగా ద్వారా శారీరక శక్తి, సమతౌల్యం, ఒత్తిడి తగ్గుద ల, చదువులో ఏకాగ్రత పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలు పొందవ చ్చని వారు వివరించారు. ఈ సందర్భంగా సన్ షైన్ పాఠశాల కరస్పాం డెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ "యోగా అభ్యాసం విద్యార్థుల శారీరక, మానసిక సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుం ది" అని తెలిపారు. ధ్యానంపై ప్రత్యేక సెషన్ ద్వారా భావోద్వేగాల నియం త్రణ, మానసిక ప్రశాంతత పెంపు వంటి అంశాల్లో విద్యార్థులకు ఉపయు క్తమైన మార్గదర్శనం అందించబడిందన్నారు. విద్యార్థి ప్రతినిధులు మాట్లాడు తూ, ఈ కార్యక్రమం తమలో తెలివితేటలు, నిబద్ధతను పెంపొందించిందని పేర్కొన్నారు. "యోగా ఆరోగ్య పరిరక్షణ మాత్రమే కాకుండా, మానసిక శాంతి మరియు ఆత్మవిశ్వాసం పెంపుకు దోహదపడుతుంది" అని నిపుణు లు అభిప్రాయపడ్డారు.సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థుల భౌతిక, మానసిక అభివృద్ధిపై చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబించేలా ఈ యోగా దినోత్సవం ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మానవాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి నరేష్, నిహారిక, మమత, లత , శ్రీలక్షిత,జెస్సీ ,మోహన్, మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక శాఖ మంత్రికి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే అధికారుల సమస్యలను పరిష్కారిం చాలని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) సింగరేణి బ్రాంచ్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన బిఈసి సమావేశంలో చేసిన తీర్మానం మేరకు సింగరేణి ప్రాంత ప్రజాప్రతి నిధులకు వినతిపత్రాలు ఇవ్వడం లో భాగంగా సింగరేణి అధికారుల సమస్యల ప్రధానమైన వేతన బకాయిల్లో పిఆర్పి 2022 - 23 , 2023-24 సంవత్సరపు బకాయిలు చెల్లించాలని, దానిలో భాగమైన రేటింగ్ ప్రక్రియ, సింగరేణి ఇతర ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యుత్, ఐఐటీ, ఐఐఎం ఫీజు రీయింబర్స్మెంట్ అధికారులకు కూడా వర్తిం పజేయాలని, తదితర సమస్యలను పరిష్కారించాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ఆర్జీ-2 ప్రెసిడెంట్ రాముడు, ఆర్జీ-1 ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కు సమ్మె నోటీసు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మికుల సమస్యల పరిష్కారానికి జూలై-09 వ తేదీన నిర్వహించే సమ్మె నోటీసు కు సంబంధించి మెమోరం డంను ఏపిఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు కు సిఐటియు నాయకులు అందచేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాటాలు, త్యాగాల ద్వారా, బలిదానాల ద్వారా సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి 4 కోడ్స్ తీసుకురావడం జరిగిందని, కోడ్స్ ద్వారా 8 గంటల పని విధానానికి బదులుగా 10.00 గంటల నుంచి 12.00 గంటల పని విధానం ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తూ కార్మికులను బానిసలను చేసి పెట్టుబడి దారులకు ఉడిగం చేపించే కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా భారతదేశంలోని కార్మికులు, కర్షకులు జూలై 9 సమ్మె ద్వారా ప్రభుత్వ తలవంచాలని దేశంలోని అన్ని కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు,ఉద్యోగ సంఘాలు, మేధావులు బలపరుస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్ కుమార్ రెడ్డి, దొమ్మటి కొమురయ్య, నాయకులు ఈ.కుమార్, కె.వేణుగోపాల్, ఏం.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎండి.హమేద్ పాషా, ఏం.ప్రభాకర్, రాజేష్, రవికుమార్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్ లో, గుండారం గ్రామంలో పలు కుటుంబాలను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. బాపూజీ నగర్ కు చెందిన కొట్టె రాజమ్మ కాలు ఇటీవల ఫ్యాక్చర్ కాగా వారిని పరామర్శించడం జరిగింది. ఆకుల రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించడం జరిగింది. గుండారం గ్రామా నికి చెందిన దండే శంకరయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పుట్ట మధూకర్ వెంట కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మాజీ ప్రజాప్రతినిధులు కొట్టె భూమయ్య, ఆకుల గట్టయ్య, కొండ వెంకటేష్, నాయకులు నీలం శ్రీనివాస్, బొల్లపల్లి శంకర్ గౌడ్, దండే కిషన్, ఆకనపల్లి సుధాకర్, పవన్, తోట రాజ్ కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని కొత్తపల్లి రైల్వే గేట్ వద్ద గుర్తుతె లియని మహిళ రైలు పట్టాలు దాటుటకు ప్రయత్నించగా దిగువ లైన్ లో వెళ్లే ఎక్స్ప్రెస్ రైలు ఢీకొనగా మృతి చెందింది. శరీరం ముక్కలై కాళ్ళ భాగం రైలు పట్టాలపై పడి , తల భాగం ట్రైన్ ఇంజన్ ముందు భాగములో ఇరుక్కొని కాజీపేట్ రైల్వేస్టేషన్ లో గమనించి తల భాగాన్ని బయటకు తీశారు. మృతురాలు వద్ద ఎరుపు రంగు చీర, మెరూన్ రంగు కలవు. ఆమె వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవు. రైలు పట్టాలపై పడిఉన్న శరీర భాగాలను తీసుకొని వెళ్లి శవాన్ని ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ మార్చరీ లో భద్రపరచినట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం అందించాలని సూచించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

**-ప్రజలకు నిరంతరం భద్రత కల్పించడమే తమ లక్ష్యం**

**-రామగిరి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణలో ఎస్ఐ తాడవేన శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్య లు తప్పవని రామగిరి నూతన ఎస్ఐ తాడవేన శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా తాడవేన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం భద్రత కల్పించడమే తమ లక్ష్యం అని, మండలం లో రాత్రి పగలు పోలీస్ పెట్రోలింగ్ పెంచి, ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా విధులు నిర్వహిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీనివాస్ ను స్టేషన్ లో విధులు నిర్వహిస్తు న్న ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ సిబ్బంది స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

**సూర్య కోనరావుపేట**

అనారోగ్యంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్, హఫీజా దంపతుల కుమారుడు హఫీజ్ (27)గల్ఫ్ దేశం వెళ్లి తిరిగొచ్చాడు. గత నాలుగు నెలలుగా మానసిక స్థితి సరిగ్గాలేక అనారోగ్యం పాలయ్యాడు. ఈ క్రమంలో ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స కు ఆర్థిక స్థోమత లేక పోవడంతో తీవ్ర అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందాడు.చేతికందిన కొడుకు మృతిచెందడంతో తల్లితండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన కుదుకల లింగయ్య రోజు మాదిరిగానే తన గేదెలను గ్రామ చెరువు సమీపంలో మేతకు తోలుకెల్లాడు. ప్రమాదవశాత్తు కరెంటు పోల్ సపోర్ట్ వైర్ కు తగిలి గేదె విద్యుత్ షాక్కు గురైంది. రైతు గమనించే లోపే గేదె మృతి చెందింది. బాధిత రైతుకు సుమారు రూ.80 వేలు నష్టం జరిగిందని వాపోయాడు .నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో

# యోగ దినోత్సవ వేడుకలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి కస్తూరి భా పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం జూన్ 21 ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ ప్రతీ ఒక్కరికి అవసరం అని, ప్రతీ రోజు ఉదయం కొంచెం సమయం యోగకి కేటాయించాలి అని, తద్వారా ఆరోగ్యంగా ఉండటానికి మానసిక ప్రశాంతతకు యోగ చాలా బాగా ఉపయోగ



పడుతుంది అని, మంచి ఏకాగ్రత్త కలిగి మనం అనుకున్న పనులను సక్రమంగా నిర్వహించడం లో యోగా ప్రముఖ పాత్ర వహిస్తుంది పేర్కొన్నారు. యోగా వల్ల మెదడు మనసు సమన్వయము తో ఉండి చెడు ఆలోచనలు లేకుండా మంచి నిర్ణయాలు తీసుకోవటంలో ఉపయోగ పడుతుందని, తద్వారా మనం అనుకున్న లక్ష్యం చేరుకోవటంలో కూడా యోగ ఉపయోగ పడుతుంది అని తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుండి డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి ఉండి దాని నుండి దూరంగా ఉండాలి అని తెలిపారు. అనంతరం విద్యార్థిని లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి భా ప్రధానోపాధ్యాయురాలు పద్మ, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జయశంకర్ వర్ధంతి సందర్భంగా జగిత్యాల జిల్లా, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వ ర్యంలో శనివారం జగిత్యాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సంకోజీ రమణ జయశంకర్ విగ్ర హానికి పూలమాల సమర్పించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. జయ శంకర్ త్యాగానికి గుర్తింపుగా వారిని తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోగిటి గంగాధర్, మడకాపురం శ్రీనివాస్, శ్రీపెల్లి భూమయ్య, పడకండి నరహరి, గాజోజు శివకుమార్, కర్ర సంఘం అధ్యక్షులు కుంభోజి నారాయణ, రంగోజి నారాయణ, కొత్తపెల్లి శ్రీనివాస్, కోరకంటి రాము, కొమ్మరోజు రాజేందర్, శ్రీమంతుల హనుమన్లు, నాంపల్లి కారామస్వామి, పాలోజీ సత్యం శ్రీగాదే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణ రావు జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**

ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణ రావు జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జారపు శ్రీనివాస్, పూదరి నర్సగౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, సోమిడి శివ, నరేష్, కంబ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేం ద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సి పాల్ కె.వేణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మానవ జీవితం కాలంతోపాటు వేగంగా ప్రయాణిస్తుందని, దీంతో అనేక అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు దరిచేరుతున్నాయని, వీటిని అధిగమించ డానికి యోగ సరైన మార్గమని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుం డా యోగా సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం మెరుగుకావడతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన యోగ మాస్టరు బండ్ల భాస్కర్ విద్యార్థులతోపాటు అధ్యాపకుల చేత పలు యోగాస నాలను వేయించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.తిరుపతి, అధ్యాపకులు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో యోగ దినోత్సవ వేడుకలు

**- యోగ చేయడం వల్ల ఏకగ్రతపెరుగుతుంది - విజయేంద్ర**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల శనివారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించు కొని కొడిమ్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగ కార్యక్రమం నిర్వహించారు. ప్రధా నోపాధ్యాయురాలు విజయేంద్ర మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఉమ, బీజేపీ యువనాయకులు బోగ.రాకేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆగస్టు 15 నాటికి జిల్లాలో భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలో ఎలిగేడు మినహా మిగిలిన మండలాల్లో ఉన్న 200 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి భూ సమస్యల పై 15 వేల 916 దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీటిని పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు.

## నిజాయితీ నిలుపుకున్న రాజేశం

**సూర్య ఎలిగేడు**

మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన పోలు రాజేశం అను వ్యక్తికి సుల్తానపూర్ మామిడి తోట దగ్గర సెల్ ఫోన్ దొరకగా అట్టి సెల్ ఫోన్‌ను ఒక భాద్యత గల పౌరునిగా తీసుకువచ్చి ఎలి గేడు పోలీస్ స్టేషన్‌లో అందించి నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు అట్టి ఫోన్ పోగొట్టుకు న్న వ్యక్తి ఆచూకీని కనుక్కొని అతడు జమ్మికుంటకు చెందిన ఎంగల అభిలాష్ అని, బీరప్ప పట్నాల కోసం తన బంధువుల గ్రామము అయిన లలిత పల్లికి వచ్చే క్రమంలో తన ఫోన్ పోగొట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ క్రమంలో శనివారం రాజేష్ చేతుల మీదుగా బాధితుడికి ఫోన్ అంద జేసినట్లు ఎస్సై తెలిపారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించినందుకు రాజేష్‌ను ఎస్ఐ సత్యనారాయణ శాలువాతో సత్కరించి అభినందించారు.

## జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షులుగా ఎం.ఎ.హెచ్. జావెద్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షునిగా ఎం.ఎ.హెచ్.జావెద్‌ను నియ మించినట్లు పెద్దపెల్లి పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా జిల్లా అధ్యక్షునిగా నియామకమైన జావేద్ జమాతే ఇస్లామీ హింద్ కార్యక్రమాలను ప్రజల్లో ముందుకు తీసుకెళ్లి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా నూతనంగా ఎన్నికైన జావేద్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా నియమించిన జమాతే ఇస్లామి హింద్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## జర్నలిస్టు వృత్తి గౌరవ ప్రథమైనది

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జర్నలిస్టు వృత్తి సమా జంలో గొప్ప గౌరవ ప్రథమై నదని మాజీ మండల రైతు సమితి అధ్య క్షులు నిదానపురం దేవయ్య, పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఓడ్నాల శ్రీనివాస్ లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బాలి శివప్రసాద్ వారు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి సమాజంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండకడుతూ సామాన్యులకు సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రిక లో పనిచేస్తూ మండలంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషదాయకం అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం గంభీరావు పేట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ప్రైవేట్ పాఠశాల, లింగన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా టీచర్ పేరు మల్లి దేవయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొని యోగా దినోత్సవం విజయవంతం చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, యోగాతో మానసిక బలంను,,శారీరక బలాన్ని పెంచుతుందని అన్నారు. మనిషి ఏకాగ్రత స్వీయ నియంత్రణ మెరుగుపరుస్తుందని ప్రతిరోజు యోగా చేయడం వలన రోగ నిరోధక శక్తి, శక్తిని పెంచి శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గిస్తాయని, మనసుకు విశ్రాంతినిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాలకు దూరంగా ఉండండి

- యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారండి
- మత్తుపదార్థాలకు బానిస కాకండి జీవితాలను చిత్తు చేసుకోకండి
- చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రంలోని స్థానిక కేజీబీవి పాఠశాలలో శనివారం జరిగిన యోగ వేడుకల్లో పాల్గొన్న సి ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు మాధకద్రవ్యాల అవగాహన వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అని విద్యార్థిని విద్యార్థులతో యోగ కార్యక్రమంలో పాల్గొని మత్తుపదార్థాల వలన కలుగు ఆనర్ధాలపై అవగాహన కల్పించామని అన్నారు. యోగ వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఆరోగ్యం గా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని కల్పనా సింబంది పోలీస్ సింబంధి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## గొర్రెల మందపై వీధికుక్కల దాడి

**- 7 మేకలు మృతి, 10 గొర్రెలకు గాయాలు**

**సూర్య, హుజూరాబాద్.**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌లో శనివారం వీధికుక్కల దాడిలో 7 మేకలు మృతి చెందాయి. గ్రామస్తుల కథనం ప్రకారం పుట్టపాక సమ్మయ్య అనే వ్యక్తి తన గొర్రెల మందను మేపడానికి గ్రామ శివారుకు తీసుకెళ్లి తిరిగి వస్తుండగా వీధి కుక్కలు దాడి చేయగా 7 మేకలు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 10 గొర్రెలకు గాయాలయ్యాయి. సుమారు రూ.80 వేల నష్టం జరిగినట్లు రైతు తెలిపారు. గ్రామంలో వీధికుక్కలు ఎక్కువయ్యాయని, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామాస్తులు కోరుతున్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

ప్రపంచ యోగ దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ ఎండి కాలనీలో శని వారం యోగా దినోత్స వాన్ని ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు యోగాసనాలు చేయడం జరిగింది. విద్యార్థులకు ధ్యానం ప్రాముఖ్యత మీద ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయు లు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పరాంకుశం శ్రీనివాస్, పిడి బన్సీలాల్, ఉపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, అశోక్, రవి, సిఆర్పి శ్రీని వాస్, బిఈడి విద్యార్థి నులు పాల్గొనడం జరిగింది.